RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



03 ఏప్రిల్ 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:260

# తెలంగాణలో బలహీవర్గాలకు రిజర్వేషన్లు ఇస్తే మోదీకి కష్టమేంటి : సీఎం రేవంత్ రెడ్డి

## దిల్లీ జంతర్ మంతర్ వేదికగా బీసీ సంఘాల ధర్నా – కాంగ్రెస్ సహా అన్ని పార్టీలను ధర్నాకు ఆహ్వానించిన బీసీ సంఘాలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో దిల్లీ జంతర్ మంతర్ వేదికగా బీసీ సంఘాల ధర్నా కొనసాగుతోంది. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలను బీసీ సంఘాలు ధర్నాకు ఆహ్వానించాయి. ఈ నిరసనలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జనగణన వాయిదా వేస్తోంది : ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీసీల గొంతుక వినిపించడానికే కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. జనాభా తెలియకుంటే రిజర్వేషన్లు ఇవ్వడానికి లేదని కోర్టులు చెప్పాయని, స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలని కోరారు. రిజర్వేషన్ల అంశాన్ని రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకువచ్చామని, రిజర్వేషన్ల అంశానికి శాశ్వత పరిష్కారం లభించాలని రాహుల్‌గాంధీ చెప్పారని అన్నారు. జనగణనతో పాటు కులగణన చేపట్టాలని, దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నదని, అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని రాహుల్‌గాంధీ చెప్పారని అన్నారు. బలహీనవర్గాల లెక్క తేల్చాలని మొరార్జీ దేశాయ్ మండలి కమిషన్ ఏర్పాటు చేశారని, 52 శాతం బలహీనవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండలి కమిషన్ చెప్పిందని తెలిపారు. బీజేపీ కుట్ర చేసి మండలి కమిషన్‌కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర చేపట్టిందని, అసైన్డ్ చట్టం ద్వారా భూస్వాముల స్థలాలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిందని, బీసీలను బలపర్చాలనే ఆలోచనకు బీజేపీ వ్యతిరేకమని పేర్కొన్నారు. బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021 జనాభా లెక్కలను వాయిదా వేశారని ఆరోపించారు. జనగణనతో పాటు కులగణన చేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారని, జన, కులగణన నివేదిక ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు అమలు చేయాల్సి వస్తుందని బీజేపీ జనగణన వాయిదా వేస్తోందని, దేశంలో తొలిసారి తెలంగాణలో బలహీనవర్గాల లెక్క 56.36 శాతంగా తేల్చామని వివిచారు.


బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదని, దేశ రాజకీయాలకు దిక్సూచిగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, ప్రభుత్వ పాలన, రాష్ట్ర అభివృద్ధిలో బలహీనవర్గాలు భాగస్వాములు కావాలని అన్నారు. రిజర్వేషన్లు పెంచడం అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉందని, అన్ని పార్టీలను సమన్వయం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం చేశామని అన్నారు. రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరట్లేదని, తెలంగాణలో బలహీవర్గాలకు రిజర్వేషన్లు ఇస్తే మోదీకి కష్టమేంటని ప్రశ్నించారు. తెలంగాణలో రిజర్వేషన్లు పెంచుకుంటామని తీర్మానం పంపితే స్పందించలేదని, ప్రధాని తమ ఆలోచనలు పంచుకుంటే గౌరవం ఉంటుందని అన్నారు.

“బీసీల గొంతుక వినిపించడానికే కార్యక్రమం ఏర్పాటు చేశాం. జనాభా తెలియకుంటే రిజర్వేషన్లు ఇవ్వడానికి లేదని కోర్టులు చెప్పాయి. స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి. రిజర్వేషన్ల అంశాన్ని రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకువచ్చాం. రిజర్వేషన్ల అంశానికి శాశ్వత పరిష్కారం లభించాలని రాహుల్‌గాంధీ చెప్పారు. రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. తెలంగాణలో బలహీవర్గాలకు రిజర్వేషన్లు ఇస్తే మోదీకి కష్టమేంటి?.

తెలంగాణలో రిజర్వేషన్లు పెంచుకుంటామని తీర్మానం పంపితే స్పందించలేదు. ప్రధాని మా ఆలోచనలు పంచుకుంటే గౌరవం ఉంటుంది. అని అన్నారు


ఈ నిరసనకు ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ, ఎంపీలు కనిమొళి, సుప్రియా సూలే తదితరులు ఈ ధర్నాకుకు హాజరై సంఘీభావం తెలిపారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లోనూ ఆమోదించి అమలు చేయాలని దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేయాలని, 33 % మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్‌కోటా కేటాయించాలని నేతలు డిమాండ్ చేశారు.

## నూతన ఆవిష్కరణలకు ఏపీని వేదిక చేస్తాం



వార్తా 7 లో

## వక్ఫ్ సవరణ బిల్లు లేకపోతే– పార్లమెంట్ భూమినీ వక్ఫ్ ఆస్తి అంటారు: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు



వార్తా 2 లో






## మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు.

పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు.
మహిళల చేతిలో డబ్బు ఉంటే కుటుంబం గ్రామం బాగుపడుతుంది.
వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.
మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ప్రజాబలం ప్రతినిధి**ములుగు మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ, డి ఆర్ డి ఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ఫ్ సీ ఈ ఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటివరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు.

ఇంట్లో నీ ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహద పడతాయని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మ జాతర, లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు. అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పి డి, ఎంపిడిఓ, డి పి ఎం, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

03 ఏప్రిల్ 2025 గురువారం

# సంపన్నుల దయతో పేదరికం పోతుందా?

ఉన్నోళ్ల దయతో రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకు పేదరికం నుంచి విముక్తి కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉగాది రోజున ఘనంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్‌నర్‌షిప్ (పి4)ను ప్రకటించి ఈ కార్యక్రమం ప్రాధాన్యత గురించి వివరించారు. పి4 పేరిట ప్రవేశపెట్టిన ఈ పథకం వల్ల ప్రయోజనం ఉంటుందా? అన్న ప్రశ్న పలువురిలో ఉంది. పది వేల మంది బంగారు కుటుంబాల (పేదలు) వారు, 600 మంది మార్గదర్శకులు (సంపన్నులు)తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మచ్చుకు ఓ రెండు కుటుంబాలను ఎంపిక చేసుకుని వారితో మాట్లాడారు. వారి సమస్యలను ప్రస్తావిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి 600 మంది మార్గదర్శకులలో మచ్చుకు ముగ్గురు పారిశ్రామికవేత్తలతో ఆ వేదికపై ముఖ్యమంత్రి మాట్లాడించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాటల్లో చెప్పాలంటే రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లేకుంటే రాష్ట్రం ఏమైపోయేదో, పి4 లాంటి కార్యక్రమాలు వచ్చేవా? అని ప్రజలకు ప్రశ్నలు వేశారు. ఇంతవరకు బాగానే ఉంది. వేదిక మీద పిలిపించుకొని మాట్లాడిన పేద కుటుంబాలు కాదు కాదు బంగారు కుటుంబాల ప్రతినిధులైన గొర్రెల కాపరి నరసింహ స్వామి, భవన నిర్మాణ కార్మికుడు ఇస్మాయిల్ పలు ప్రశ్నలను లేవనెత్తారు. తమ కుటుంబమంతా కష్టపడినా కడుపు నిండా కూడు తినలేని దౌర్భాగ్యకరమైన పరిస్థితికి కారణమేంటని నరసింహస్వామి ప్రశ్నిస్తే కుటుంబం గడవడానికి, ఆడబిడ్డను చదివించడానికి ఇస్మాయిల్, ఆయన కుమారుడు మొత్తం కుటుంబం కష్టపడుతున్నా చాలీచాలని పరిస్థితులు, బిడ్డకు ఫీజులు కట్టలేని దయనీయమైన పరిస్థితికి కారణం ఏమిటో తెలియడం లేదని వాపోయారు. గొర్రెల కాపరి నరసింహ స్వామి, భవన నిర్మాణ కార్మికుడు ఇస్మాయిల్ పేదరికానికి ప్రభుత్వ బాధ్యత లేదా?జగన్మోహన్ రెడ్డి హయాంలో భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి దారుణంగా ఉండేదని, ఇప్పుడు తమతో సమానంగా ఆ కార్మికుడిని కూర్చోపెట్టుకున్నామని పవన్ కల్యాణ్ గొప్పగా ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి హయాంకి ఇప్పటికీ భవన నిర్మాణ కార్మికుల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? అన్నదానికి సమాధానం లేదు. ఇస్మాయిల్ భార్య, నరసింహస్వామి భార్య ఇరువురూ ఇంటి పనులతో పాటు, పూలు కడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వేదిక మీదకి పిలిచి మాట్లాడించుకున్న పేద కుటుంబాల్లోని సభ్యులు అందరూ కష్టపడుతున్నారు. అయినా జీవించటానికి తంటాలు పడుతున్నారన్న విషయం వారి మాటల్లోనే వ్యక్తం అయింది. రాష్ట్రంలో ఈ పరిస్థితి కారకులు ఎవరు? రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు సంపన్నుడికైనా, సామాన్యుడికైనా ఒకటే. కొనుగోలు శక్తి లేని వారి కష్టం గురించి వారి మాటల్లో అర్థమయింది.

సమాధానం చెప్పాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు సంపన్నులను, పేదలను కూర్చోబెట్టి సుద్దులు చెబుతున్నారు. ప్రపంచం మొత్తం శోధించి ఎక్కడా లేని విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెట్టానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనంగా ప్రకటించారు. చంద్రబాబు చెబుతున్నట్టు ఇదేదో కొత్త పథకం కాదు. పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలోకి వచ్చిన ప్రతిసారీ పెట్టుబడుదారుల పట్ల భ్రమలు కల్పించేందుకు పాలకులు చేసే పనులన్నీ ఇలాంటివే! రాష్ట్రంలో పేదరికంలో ఉన్న 30 లక్షల కుటుంబాల బాధ్యత సంపన్నులకు అప్పగిస్తున్నామని ప్రకటించి ప్రభుత్వం ఆ బాధ్యత నుంచి వైదొలిగింది. సంపన్నుల దయాదాక్షిణ్యాలతో ఏ దేశంలోనైనా పేదరికం తొలగిందన్న ఉదాహరణ ఉందా? సంపద కూడబెట్టుకున్న వారిలో పరివర్తన ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చనే చంద్రబాబు సిద్ధాంతాన్ని గతంలో అనేకమంది వివిధ దేశాల్లో చెప్పి ఆచరణలో అది అమలు కాదని గ్రహించారు. అంబేద్కర్, వివేకానందుడు, అబ్దుల్ కలాం, ఎన్టీ రామారావుల గురించి చంద్రబాబు నాయుడు వివరిస్తూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అంతవరకు బాగానే ఉంది. ఆ తరువాత మెగా కృష్ణారెడ్డి, చలమలశెట్టి అనిల్ కుమార్, లోక్‌సభ సభ్యులలోనే అత్యంత సంపన్నుడైన పెమ్మసాని చంద్రశేఖర్, పవన్ కల్యాణ్, తనను కూడా ఆదర్శంగా తీసుకోవాలని చెప్పుకొచ్చారు. మెగా కృష్ణారెడ్డి వ్యాపార రంగంలో ఎలా బలపడ్డారు? అనే దానిపై అనేక వివాదాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ కాంట్రాక్ట్‌లో పైపుల కుంభకోణం, వందల, వేల అపార్ట్‌మెంట్ల నిర్మాణంలో, ఆయనకు ఉన్న ప్రైవేటు విమానాలు రాజకీయ నేతలకు ఉపయోగ పడుతున్న తీరు, కిర్లోస్కర్ కంపెనీకి సబ్ కాంట్రాక్టర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన కృష్ణారెడ్డి అదే కిర్లోస్కర్ కంపెనీ ఆయనకు సబ్ కాంట్రాక్టర్‌గా మారిన తీరు, మెడికల్ విద్యార్థుల నుంచి అడ్మిషన్ల పేరిట వసూళ్లు తదితర అనేక వివాదాల్లో కూరుకుపోయి ఉన్నారు. ఇక చలమలశెట్టి అనిల్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో ఈ రేస్ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్నారు. ఆయన స్థాపించిన గ్రీన్ కో ఎనర్జీ సంస్థ పలు వివాదాల్లో కూరుకుపోయి ఉన్నది. కృష్ణా జిల్లా మచిలీపట్నంకు చెందిన ఈ అనిల్ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వివాదాస్పదమైన కార్పొరేట్ వ్యక్తి. అవినీతి కేసుల్లో ఇరుక్కున్నారు. ఈ ఇరువురు పారిశ్రామికవేత్తలు అధికారంలో ఏ పార్టీ ఉన్నా తమ పనులను జరిపించుకోవడంలో ఘనులు. ఇలాంటి ఘనమైన పేరున్న వివాదాస్పదమైన వ్యక్తులు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తమతో సమానంగా వేదికపై ఆసీనులను కావించటం, వారి ద్వారా రాష్ట్రంలో పేదరికం నిర్మూలిస్తామని చెప్పడం ఏ మేరకు సమంజసమో వారే చెప్పాలి. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి 600 మంది మార్గదర్శకులలో వివాదం లేని వ్యక్తులను వేదిక మీదకు పిలిపించుకోవటానికి జాగ్రత్త తీసుకుని ఉండాల్సింది. ఆ జాగ్రత్త తీసుకోకపోగా వీరినే ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రకటించటం.. రాజకీయ నాయకులకు కార్పొరేట్‌కున్న బంధాన్ని మరో మారు వెల్లడి చేసింది. తమతో సమానంగా రెండు గంటలపాటు ఓ గొర్రెల కాపరిని, భవన నిర్మాణ కార్మికుడిని కూర్చోబెట్టుకొని రాష్ట్రమంతా ఇలానే ఉన్నట్టుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. వాస్తవంగా పేదలంటే లెక్కలేనితనం రాష్ట్రంలో అడుగడుగునా కనిపిస్తుంది. పేదలు రెవెన్యూ కార్యాలయాల్లో అడుగు పెట్టడానికి వీల్లేదు. పోలీస్ స్టేషన్లో వీరికి జరుగుతున్న అవమానాలు లెక్కలోనివి కాదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో వీరికి ఎదురవుతున్న అనుభవాలు ఒకటి రెండు కాదు. పేదలకు సాయం చేయకపోతే పోయింది. కనీసం వారిని మనుషులుగా చూసే పరిస్థితినైనా రాష్ట్రంలో తీసుకు రావడానికి ఏం చేయాలో నేతలు ఆలోచించడం మంచిది. బంగారు పేరులోనే కాదు ఆచరణలోనూ రావాలి.

# వక్ఫ్ సవరణ బిల్లు లేకపోతే- పార్లమెంట్ భూమినీ వక్ఫ్ ఆస్తి

## అంటారు: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

)వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు మరికాసేపట్లో లోక్‌సభ ముందుకు రానుంది. ఈ బిల్లును ఆమోదింపజేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉండగా విపక్షాలన్నీ మూకుమ్మడిగా వ్యతిరేకిస్తున్నాయి. తొలుత దీనిపై సభలో చర్చ నిర్వహించి, అనంతరం ఓటింగ్ జరపనున్నారు.

వక్ఫ్? సవరణ బిల్లు ముస్లింలకు ఎలాంటి ఆటంకం కలిగించదు:

కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకువచ్చింది. కేంద్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లు ప్రవేశపెట్టిన తరువాత సభలో ప్రసంగించారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన అన్నారు. ఈ సవరణ బిల్లును తీసుకురాకపోతే, పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని పేర్కొన్నారు.

“బిల్లు గురించి విపక్ష పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయి. సవరణ బిల్లులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే, మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకురాకపోతే, కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారు” అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలే కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు.ముస్లింలకు ఎలాంటి నష్టం లేదు!

“వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి, వారి మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం వక్ఫ్? ఆస్తుల నిర్వహణకు సంబంధించిన అంశం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చేవారు, వ్యతిరేకించేవారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింల కోసం వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ముస్లిం పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం” అని కిరణ్? రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ కూడా జరిగింది

దిల్లీ వక్ఫ్ బోర్డు పరిధిలో 123 ఆస్తులున్నాయని యూపీఏ నోటిఫై చేసింది: రవిశంకర్ ప్రసాద్?

కోల్‌కతాలోని సైన్యం కమాండ్ పోర్ట్ విలియమ్స్ కూడా మా వక్ఫ్ అవుతుందిఇంకా చెప్పాలంటే భారత్ మొత్తం వక్ఫ్ అవుతుంది

వక్ఫ్ అనేది మతపరమైన సంస్థ కాదుముస్లింలలో వెనుకబడిన వర్గాల కోసమే బిల్లులో స్థానం కల్పించాంవక్ఫ్? బోర్డ్ ఉన్నా భారత్‌లో ముస్లింలు ఎందుకు పేదలుగానే ఉన్నారు?

లోక్? సభలో వక్ఫ్? (సవరణ) బిల్లుపై చర్చ – కిరణ్ రిజుజు ఏమన్నారంటే?

వక్ఫ్ బోర్డులో మరింత పారదర్శకత తీసుకురావాలనేది ఉద్దేశం.

యూపీఏ హయాంలో వక్ఫ్ బోర్డును వర్గాలుగా విభజించారు.

షియా, సున్నీ, ఇతర బోర్డుల్లో ఆ వర్గాల వారే ఉండేలా విభజించారు.

అయినా భారత్‌లో ముస్లింలు పేదలుగానే ఉన్నారు.

గతంలో వక్ఫ్ బోర్డు ఆదాయం చాలా తక్కువగా ఉండేది.

పేద ముస్లింలను అభివృద్ధిలోకి తీసుకురావాలనేది ప్రభుత్వ లక్ష్యం.

పార్లమెంటు భవనం సహా దిల్లీలోని పలు ఆస్తులు తమవేనని గతంలో వక్ఫ్ బోర్డు చెప్పింది.

దిల్లీ వక్ఫ్ బోర్డు ఆస్తులకు సంబంధించి ఏళ్ల తరబడి కోర్టులో కేసు నడిచింది.

123 ఆస్తులను వక్ఫ్ బోర్డుకు యూపీఏ సర్కారు డీనోటిఫై చేసింది.

ఎన్డీఏ సర్కారు రాకపోయి ఉంటే పార్లమెంటు భవనం కూడా డీనోటిఫై చేసేవారు.

మోదీ సర్కారు రాకపోతే ఏఏ భవనాలను వక్ఫ్‌బోర్డుకు డీనోటిఫై చేసేవారో?వక్ఫ్ బిల్లుపై విపక్షాల సలహాలను పరిగణనలోకి తీసుకుంటాం.

నిరసనల మధ్య వక్ఫ్? బిల్లుపై వాడివేడి చర్చ

వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు లోక్‌సభ ముందుకువచ్చింది. ఈ బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళన చేపట్టాయి. వారి నిరసనల నడుమ బుధవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టి, చర్చ చేపట్టారు. 8 గంటల పాటు చర్చ జరిపిన తరువాత ఈ బిల్లుపై ఓటింగ్ నిర్వహించనున్నారు. ఈ బిల్లును ఆమోదింపజేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉండగా, మరోవైపు విపక్షాలన్నీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

వక్ఫ్ పాలక వర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ, పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ వక్ఫ్? సవరణ బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈ మేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చేయాలని సంకల్పించింది. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. దీనితో ఈ వక్ఫ్? సవరణ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో వక్ఫ్ బిల్లును కేంద్రం నేడు లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. లోక్‌సభలో ఆమోదం పొందిన తర్వాత గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. ఉభయ సభల్లో అధికార ఎన్డీయేకు మెజారిటీ ఉన్నందున బిల్లు ఆమోదానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని బీజేపీ భావిస్తుంది

వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం ఉండాల్సిందే: కిరణ్ రిజుజు

వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలపై కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తర్వాత ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడంతోపాటు చర్చను ప్రారంభించారు. ‘వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని, అయితే దీనిపై విపక్షాలు వదంతులు ప్రచారం చేశాయని కిరణ్ రిజిజు మండిపడ్డారు. ఇంకా ఆయన ఏమన్నారంటే?

1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది.

పలుమార్లు చర్చల తర్వాత 1995లో వక్ఫ్ చట్ట సవరణలు జరిగాయి.వక్ఫ్ చట్టం అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు.

వక్ఫ్ చట్ట సవరణలపై ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తాం.

1995లోనే ట్రైబ్యునల్ వ్యవస్థ ఏర్పాటైంది.

వక్ఫ్ బోర్డు నిర్ణయాలను ట్రైబ్యునల్‌లో సవాల్ చేయవచ్చు.

వక్ఫ్ చట్ట సవరణ ప్రస్తావన 2013లోనే మొదలైంది.

వక్ఫ్ ఆస్తులను వక్ఫ్ బోర్డు నిర్వహించలేదు.

వక్ఫ్ అనేది లౌకికంగా, సమ్మిళితంగా ఉండాలని కోరుకుంటున్నాం.

గతంలో వక్ఫ్ బోర్డులో మహిళలను ఎందుకు చేర్చలేదు.

వక్ఫ్ బోర్డులో మహిళలకు కచ్చితంగా ప్రాతినిధ్యం ఉండాలి.

వక్ఫ్ బోర్డులో ఇద్దరు మహిళలకు ప్రాతినిధ్యం ఉండాలి.

వక్ఫ్ బోర్డులో మరింత పారదర్శకత తీసుకురావాలనేదే ప్రభుత్వ ఉద్దేశం.వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు లోక్‌సభ ముందుకు వచ్చింది. దీనిపై చర్చ ప్రారంభమైంది. చర్చ అనంతరం ఓటింగ్ చేపట్టే అవకాశం ఉంది. మరోవైపు ఈ బిల్లును ఆమోదింపజేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉండగా విపక్షాలన్నీ మూకుమ్మడిగా వ్యతిరేకిస్తున్నాయి.


వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లుపై లోక్‌సభలో ప్రారంభమైన చర్చ, అనంతరం ఓటింగ్ చేపట్టే అవకాశం

# విశాఖలో ప్రేమోన్మాది దాడి



## యువతి తల్లిపై దాడి

విశాఖపట్నం మధురవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమోన్మాది దాడి ఘటన జరిగింది. స్వయంకృషి నగర్ దగ్గర ప్రేమోన్మాది తల్లి కూతురుపై కిరాతంగా కత్తితో దాడి చేసి పరారైయాడు. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల సంఘటన జరిగినట్లు సమాచారం. ఘటనలో గాయపడిన యువతి దివ్య కి



ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. దాడిలో కూతురుకు అడ్డోచ్చిన తల్లి లక్ష్మి( 43) మృతి చెందింది. నిందితుడు నవీన్ ను పోలీసులు అదుపులో తీసుకున్నారు. దీపిక డిగ్రీ చదువుకొని ఇంటిదగ్గర ఖాళీగా ఉందని తెలుస్తుంది. మధురవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విశాఖలో ప్రేమోన్మాది దాడి

విశాఖ మధురవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. స్వయంకృషి నగర్‌లో ఓ ఉన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు.. ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడు.. అమ్మాయి, ఆమె తల్లిపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా.. కుమార్తెకు తీవ్రగాయలయ్యాయి. ప్రేమను నిరాకరించడంతో ఈ దారుణానికి పాల్పడ్డాడు.. బుధవారం మధ్యాహ్నం.. సడెన్‌గా ఇంట్లోకి చొరబడిన యువకుడు.. అమ్మాయి, ఆమె తల్లిపై కిరాతకంగా కత్తితో దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనలో తల్లి అక్కడికక్కడే మృతి చెందగా.. తీవ్ర గాయాలైన యువతిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.డిగ్రీ చదువుకొని ఇంట్లోనే ఉంటోన్న యువతిని నవీన్ అనే యువకుడు గత కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు.. తనను ప్రేమించాలని వెంటపడుతున్నాడు.. ఆ యువతి నిరాకరించడంతో నవీన్ ఈ దాడి చేసినట్లు చెబుతున్నారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం పలు బృందాలు రంగంలోకి దింపి పట్టుకున్నారు.నిందితుడు నవీన్‌ను పట్టుకున్నట్లు సీపీ బాగ్చి తెలిపారు. శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నామన్నారు. చాలా దురదృష్టకర ఘటన.. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఘటన జరిగిందన్నారు. యువతి పరిస్థితి నిలగడగా ఉందని తెలిపారు. నిందితుడు డిగ్రీ చదివాడని .. ప్రేమ వ్యవహారం రెండు కుటుంబాలకు తెలుసని తెలిపారు. పెళ్లి చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నారని.. తల్లిదండ్రులకు అబ్బాయి ప్రవర్తన నచ్చలేదని తెలిపారు.

## వీర హనుమాన్ విజయ యాత్రను సక్సెస్ చేయాలి

జగిత్యాల, ఏప్రిల్ 02 : వీర హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమంను సక్సెస్ చేయాలని పట్టణంలోనీ 1 వ వార్డులో హనుమాన్ దేవాలయం వద్ద భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 7న విశ్వాహిందూ పరిషత్ భజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీరాహనుమాన్ విజయ యాత్రకి మాలదారులకి మరియు భక్తులకి ఆహ్వాన కార్యక్రమంలో భాగంగా 1 వార్డులో హనుమాన్ దేవాలయం, తహశీల్ చౌరస్తా వద్ద వీర హనుమాన్ విజయయాత్ర కరపత్రాలు పంపిణీ చేశారు.హిందువులందరు ఈ శోభాయాత్ర లో అధిక సంఖ్యలో విచ్చేసి “ర్యాలీ” ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్, కుమార్,చీట్ల గంగాధర్, సింగం గంగాధర్, నారేందుల శ్రీనివాస్, వేముల పొచమల్లు, ఎడమల వెంకట్ రెడ్డి, బందారి మల్లికార్జున్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఈఎంటి ల సేవలు అభినందనీయం

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్.

జగిత్యాల, జిల్లాలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ల సేవలు అభినందనీయమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ అన్నారు. బుధ వారం జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మాత శిశు సంరక్షణ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని 108 లో పనిచేసే సిబ్బంది అందిస్తున్న సేవలను కొనియాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందినీ శాలువాతో సత్కరించారు. రోడ్డుపై గాయపడిన క్షతగాత్రులను, డెలివరీ కోసం సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీలను, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు తరలించడంలో పాముకాటు కు గురైన, గుండె నొప్పి వచ్చిన బాధితులకు ఆపత్కాలంలో ఆపద్బాంధవులుగా నిలిచి ఆసుపత్రిలో చేర్చి వారిని అడ్మిట్ చేసుకునేంతవరకు ఉండి సేవలందిస్తున్నారనీ, మానవసేవయే మాధవసేవ అని పేర్కొన్నట్లుగా పనిచేస్తున్నారని అభినందించారు. మీకు ఎల్లవేళలా తోడ్పడు అందించడానికి సిద్ధంగా ఉన్నామని మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్, 108 జిల్లా కోఆర్డినేటర్ రాము, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ కుమారస్వామి,ఆరోగ్య విద్యా బోధకులు కటుకం భూమేశ్వర్ ,తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు రాజేశం, శ్రీధర్ 108 సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఐటిల్లో నియామకాలు తగ్గుతున్నాయా!

భూటాన్, మాల్దీవ్స్ లాంటి సార్క్ దేశాలతో పోల్చితే భారత ప్రభుత్వం విద్యకు కేటాయిస్తున్న బడ్జెట్ చాలా తక్కువగా ఉంటున్నదని ఇటీవల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యయన నివేదిక స్పష్టం చేస్తున్నది. దీనికి తోడుగా గత విద్యా సంవత్సరాలతో పోల్చితే 2023 - 24లో ఐఐటిలో బి టెక్ చేసిన విద్యార్థినీవిద్యార్థుల ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయనే ఆశ్చర్యకరమైన విషయాన్ని కూడా వెల్లడించడం విశ్మయాన్ని కలిగిస్తున్నది. 2021- 22లో భూటాన్‌లో విద్యకు 7.47 శాతం నిధులు, మాల్దీవుల్లో 4.67 శాతం కేటాయించగా భారత ప్రభుత్వ విద్య కేటాయింపులు 4.12 శాతం మాత్రమే ఉండడం గమనించారు. నూతన విద్య విధానం-2020 అమలు సజావుగా, సత్ఫలితాల దిశగా పయనించడానికి కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందని కూడా సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఐఐఎం ప్రాంగణ నియామకాల్లో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ ప్రతిష్టాత్మక ఐఐటి, ఐఐఐటి సంస్థల్లో 2021 - 22తో పోల్చితే 2023 - 24లో ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయని కమిటీ అధ్యయనంలో తేలింది. దేశవ్యాప్త 23 ఐఐటీల్లో ఐఐటి-వారణాసి మినహా (2021-22లో 83.15 శాతం నుంచి 2023-24లో 88.04 శాతానికి పెరగడం గమనించారు) మిగిలిన 22 ఐఐటీల్లో బి టెక్ పూర్తి చేసిన యువత క్యాంపస్ ప్లేస్మెంట్లు తగ్గడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ఐఐటీ - మద్రాస్‌లో 2021-22లో 85.71 శాతం నుంచి 2023-24లో 73.29 శాతానికి తగ్గడం గమనించారు. అదే విధంగా ఐఐటి-బాంబేలో 96.11 శాతం నుంచి 83.39 శాతానికి, ఐఐటి - కాన్పూర్‌లో 93.63 శాతం నుంచి 82.48 శాతానికి, ఐఐటి-ఢిల్లీలో 87.69 శాతం నుంచి 72.81 శాతానికి, ఐఐటి-గౌహతిలో 89.77 శాతం నుంచి 79.10 శాతానికి, ఐఐటి-రూర్కీలో 98.54 శాతం నుంచి 79.66 శాతానికి, ఐఐటీ - హైదరాబాద్?లో 86.52 శాతం నుంచి 69.33 శాతానికి, ఐఐటి-ధార్వాడ్‌లో 90.20 శాతం నుంచి 65.56 శాతానికి, ఐఐటి-జమ్మూలో 92.08 శాతం నుంచి 70.25 శాతానికి ప్రాంగణ నియామకాలు తగ్గడం గమనించారు. ఐఐటి, ఐఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రాంగణ నియామకాలు తగ్గడానికి యువత ఉన్నత విద్యకు మొగ్గు చూపడం, ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా మారడం, జాబ్ మార్కెట్‌లో వచ్చిన మార్పులు, ఆధునిక నాణ్యమైన బోధనల్లో కొంత అలసత్వం లాంటివి ముఖ్య కారణాలుగా చెప్పబడ్డాయి. అదే విధంగా ఎంఎన్‌సిలు ప్రాంగణ నియామకాల్లో అందించే వార్షిక వేతనాలు లేదా ప్యాకేజీల్లో కోతలు కూడా గమనించబడినవి. ఆధునిక శాస్త్ర సాంకేతిక విద్యాబోధనల్లో సకారాత్మక మార్పులు రావాలని, అధ్యాపకులకు దశల వారీగా ఆధునిక టెక్నాలజీ రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని, క్యాంపస్-పరిశ్రమల ధ్య అంతరాలను చెరిపి వేయాలని కూడా స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఎన్ఐటీల్లో వార్షిక వేతనాల ప్యాకేజీల సగటు కనిష్టంగా ?5 లక్షల నుంచి అత్యధికంగా ?15 లక్షల వరకు మాత్రమే అందించడం విచారకరం. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం-2020 అమలుకు సిద్ధంగా లేకపోవటంతో సర్వశిక్ష అభియాన్, పిఎం శ్రీ పథకాలకు దూరంగా ఉన్నాయనే కారణాలతో ఆయా రాష్ట్రాలకు విద్యా నిధుల విడుదలను ఆపి వేయడం జరిగిందని, ఇది మంచి పరిణామం కాదని కూడా కమిటీ అభిప్రాయపడింది. తమిళనాడుకు చెందిన దాదాపు 2,152 ?1,000 కోట్లు, కేరళకు చెందిన 1,000 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ? 860 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని తేలింది. దేశం గర్వించదగిన అంతర్జాతీయ స్థాయి ఐఐటీల్లో సహితం ప్రాంగణ నియామకాలు తగ్గడం అనే అంశాన్ని తేలికగా తీసుకోకుండా సత్వరమే యువతలో అత్యాధునిక నైపుణ్యాల శిక్షణలు అమలు చేయడం మాత్రమే ఏకైక మార్గమని కమిటీ అభిప్రాయపడుతూ ఐఐటీలకు సూచనలు చేసింది. రానున్న రోజుల్లో ఐఐటీల్లో దాదాపు 100 శాతం వరకు ప్రాంగణ నియామకాలు సుసాధ్యం కావాలని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఐఐటీ యాజమాన్యాలు కూడా వడి వడిగా అడుగులు వేయాలని కోరుకుందాం.

# నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ

ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యుడైన వారిలో నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ. అందుకే శివాజీ 'స్వరూపాన్నే ధ్యానించండి, ఆయన ప్రతాపాన్నే అనుష్ఠించండి' అని సమర్థ రామదాసు వంటి మహనీ యులు మన జాతికి ప్రబోధించారు. హిందూ ధ్వజాన్ని మళ్ళీ ఉత్తుంగ శిఖరాలపై ఎగురవేసి, హిందుత్వంలో అమృతాన్ని నింపి ప్రాణప్రతిష్ఠ చేసిన మహనీయుడు శివాజీ. స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మధ్య యుగంలో హిందూ మతధర్మాన్ని పరిరక్షించిన మహోన్నత వీరుడు శివాజీ. మహారాష్ట్ర ప్రాంతంలో యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం 1307 మార్చి 24తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనం కాగా, ఆ తర్వాత 350 ఏళ్ల వరకూ మరో హిందూ సామ్రాజ్యమే లేకుండా పోయింది. 1630, ఫిబ్రవరి 19వ తేదీన భావి హైందవ సామ్రాజ్య నిర్మాతయైన శివాజీ జన్మించాడు. దేశభక్తిని ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీ తన తల్లి జిజియాబాయి పెంపకంలో అనేక విషయాలు నేర్చుకున్నాడు. 'రామ రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యం నిర్మాణం చేయాలనే కోరిక' శివాజీలో బాల్యంలోనే స్థిర పడింది. తల్లి సంరక్షణ, దాదాజీ ఖాండ్‌దేవ్ శిక్షణతో శివాజీ వీరుడిగా అవతరించారు. భారత రామాయణాల విశిష్టత, హిందూ మతం గొప్పదనం తల్లిద్వారా నేర్చుకున్నాడు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం కూడా ఆమె ద్వారా పెంపొందించుకున్నాడు. తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో యుద్ధ తంత్రంలో నిష్ణాతు డయ్యాడు. సకల విద్యా పారంగతుడైన శివాజీ, మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహారచన చేశాడు. శివాజీ జాగీరులో రాంఝా గ్రామ పటేలు ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేలును బంధించి, కాళ్ళు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడైనాడు. అప్పట్లో కాశ్మీరం నుండి కావేరీ వరకు మధ్యనున్న చాందా, గోండువనం వదిలి మిగిలిన దేశమంతా తురుష్కుల అధీనంలో ఉండేది. దేవగిరి, విజయనగరం రాజ్యాలు అస్తమించాక, శివాజీ తన మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం దేవాలయం, కొండగుహ, కీకారణ్యం ఇసుకతిన్నెలు వంటి అనేక ప్రాంతాల్లో చర్చోపచర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన 'కాన' లోయలోని 'తోరణ' దుర్గాన్ని జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న 'మురుంబదేవ' గిరిపై కొత్త కోటను నిర్మించి, "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత 'కువారి' కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కుపచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత కొండణా కోటను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివరళ, సుభాను మంగళి దుర్గాలను వశపరు కున్నాడు. 1648 జూలై 25న వజీరు ముస్తాఫా, బాజీ ఘోర్పడేలు సైన్యంతో శివాజీ తండ్రి అయిన శహాజీని బంధించారు. శత్రువును శరణు వేడడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే శివాజీ ప్రశ్నలకు... తల్లి జిజియా బాయి- తన మాంగల్యం కన్నా దేశభక్తి గొప్పదని చెప్పింది. పురంధర కోటలో ఉన్న శివాజీ సైన్యానికి, ఫతేఖాన్ సైన్యానికి భీకర యుద్ధం జరగగా శివాజీకే విజయం దక్కింది. 1648 ఆగస్టు 8న ఫతేఖాన్ ఓటమి పాలయ్యాడు. పురంధర దుర్గంలో ఫతేఖాన్, బెంగుళూరులో ఫరాదఖాన్ ఓటముల పాలు కాగా, బీజాపూర్ లో శివాజీ తండ్రి శహాజీ 1649 మే 16న బంధ విముక్తు డైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహారాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా శివాజీ వారిని బంధించి, ఉచిత పదవులు కట్టబెట్టి నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానదీ సమీపంలో టావళి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేకపోగా దత్తపుత్రుడైన యశ్వంతరావుకు పదవినిచ్చాడు. తన అధికారానికి ఇష్టపడని కారణాన 1656లో యుద్ధంలో యశ్వంతరావును ఓడించి శివాజీ స్వరాజ్యంలో కలుపుకున్నాడు. దీనిలో అంతర్భాగ కొండ ప్రాంతమైన 'రాయరి' కోటనే కొన్నే ళ్ళకు శివాజీ రాజధానిగా రాయగఢ్ దుర్గం ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదారైన ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివాజీ బీజాపూర్ ప్రాంతం నుండి కోంద్వానా కొంకణ, దండరాజపురి, భీవండి కళ్యాణి, మాహు తదితర కోటలను పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని జయించాడు. కటావ్, మయణి, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాళీ గడ్, యెగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కారతలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావసింహ, జస్వంత సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్ , సూరత్, జున్నర్ నగ రాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ తన జైత్రయాత్ర ఫలితంగా 1674 జూన్ 6న సింహాసనాన్ని అధిష్టించాడు. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెం డర్ శివాజీ మహారాజుకు ప్రణమిల్లి భారీగా కానుకలు సమర్పించాడు. తన రాజ్యానికి అష్టప్రధానుల పారశీక నామాలను మార్చి సంస్కృత పేర్లను శివాజీ పెట్టాడు. ప్రభుత్వ పాలన సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశం తయారు చేయించాడు. యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమైన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు కాకుండా ప్రజాక్షేమం కోసమే పాటుపడ్డాడు. సుదీర్ఘంగా యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదు. ఓడిపోయిన శత్రురాజ్యంలో నిస్సహాయులు, మహిళలు, పసివారికి సహాయం చేశాడు. తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా గౌరవించాడు. కేవలం ఆలయాలే కాదు, మసీదులను సైతం కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడు వంతులు ముస్లిములే. వారిని కూడా ఉన్నత పదవుల్లో నియమించాడు. ముప్ఫై సంవత్సరాలు శివాజీ, ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ హిందువులలో నూతనోత్తేజం నింపాయి. యాభై ఏళ్ళ సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా దేహం పూర్తిగా అలసిపోగా ఆరోగ్యం క్షీణించడంతో, 1680 ఏప్రిల్ 3న శివాజీ తుది శ్వాస విడిచాడు. భారతీయుల ఆదర్శ పురుషునిగా నిలిచాడు.

# ప్రతి ఒక్కరి కంటా వెలుగు నిండాలి

భారత దేశంలో ఏటా ఏప్రిల్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించబడే అంధత్వ నివారణ వారోత్సవాలు, దేశ ప్రజలందరి దృష్టిని ఒక ముఖ్యమైన ప్రజా ఆరోగ్య సమస్య వైపు మరల్చే ప్రయత్నం. అంధత్వం యొక్క తీవ్రతను, దాని నివారణకు గల మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్, నేషనల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ వంటి అంతర్జాతీయ మరియు జాతీయ సంస్థలు ఈ కార్యక్రమాలను సమన్వయపరుస్తూ, అంధత్వ రహిత సమాజం కోసం కృషి చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే దాదాపు 2.2 బిలియన్ మంది ప్రజలు ఏదో ఒక రూపంలో కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో చాలా మందికి సరైన సమయంలో చికిత్స అందిస్తే నయం చేయగల సమస్యలే ఉండటం గమనార్హం. కానీ, సరైన అవగాహన లేకపోవడం, వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ సమస్యలు ముదిరి అంధత్వానికి దారితీస్తున్నాయి. భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. దాదాపు 43 మిలియన్ మంది దృష్టి లోపంతో బాధపడుతుండగా, వీరిలో 90% మందికి నివారించ దగిన సమస్యలే ఉండటం విచారకరం. అంధత్వ నివారణ వారోత్సవాలు కేవలం ఒక లాంఛనప్రాయ కార్యక్రమం కాదు. ఇది ప్రజల్లో కంటి ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెంచడానికి ఒక గొప్ప అవకాశం. సకాలంలో కంటి పరీక్షలు చేయించుకోవడం యొక్క ప్రాముఖ్యతను, కళ్లను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అలవాట్లను ఈ వారం సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేస్తారు. దేశవ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షల శిబిరాలు ఏర్పాటు చేయడం, కంటి ఆరోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం, ప్రజల్లో చైతన్యం నింపే ర్యాలీలు చేపట్టడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. అంతేకాకుండా, ప్రజారోగ్య ప్రదర్శనల ద్వారా అంధత్వ నివారణ మరియు చికిత్సా పద్ధతులను, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞాన పరిష్కారాలను పరిచయం చేస్తారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ సంస్థలతో పాటు, %చీ+ూ%లు మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం వహిస్తాయి.

భారత ప్రభుత్వం 1976లోనే జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఇది 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగుతున్న ఒక ముఖ్యమైన పథకం. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం 2025 నాటికి దేశంలో అంధత్వం యొక్క ప్రాబల్యాన్ని 0.3%కి తగ్గించడం. దీని కోసం ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటోంది. కంటి శస్త్రచికిత్సలు అందుబాటులోకి తేవడం, కంటి వైద్య నిపుణులను తయారు చేయడం, ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలు ఈ పథకం కింద కొనసాగుతున్నాయి.

అంధత్వ నివారణ వారోత్సవాలు మనందరికీ ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తున్నాయి. కంటి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చిన్న సమస్య వచ్చినప్పుడే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అంధత్వాన్ని నివారించవచ్చు. ఈ వారోత్సవాలు కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచడంలోనూ, ప్రతి ఒక్కరికీ స్పష్టమైన చూపును అందించాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలోనూ ఒక కీలకమైన పాత్ర పోషిస్తాయి. రేపటి తరం అంధత్వ రహిత భారతదేశంలో జీవించేలా మనవంతు కృషి చేద్దాం. కంటి సమస్యలను ముందుగానే గుర్తించి, సరైన నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మన జీవితాల్లో వెలుగు నింపుకుందాం.

# బెట్టింగ్ యాప్‌లకు జీవితాలు బలి

ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసేవాళ్లపై తెలంగాణ పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ఇంకా యాప్స్ ప్రమోషన్‌ను ఆపడం లేదు. దేశవ్యాప్తంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తూ కోట్లలో సంపాదిస్తున్నవాళ్లు వేల మంది ఉన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలే కాకుండా మరికొందరు బెట్టింగ్ టిప్స్ మాటున యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. టెలిగ్రామ్‌లో బెట్టింగ్ టిప్స్ పేరుతో ఛానళ్లు ఓపెన్ చేసి, అందులో మ్యాచ్ ప్రిడిక్షన్స్ చెబుతూ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి చాలా మంది యువతీ యువకులు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆటలు ఆడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.సరదాగా ఆడటం మొదలుపెట్టి, ఆ ఆటలకు బానిసై, పెయిడ్ గేమ్స్, బెట్టింగ్ గేమ్స్ ఆడి దాచుకున్న డబ్బులను కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి, అప్పులు కట్టలేక తమ ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అప్పుల పాలైనటువంటి వారు తిరిగి కట్టలేక ఇంట్లో వాళ్లకు చెప్పలేక, తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇంకొందరైతే అప్పులు తీర్చేందుకు దొంగలుగా, చైన్స్ స్నాచర్లుగా, సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారు. డబ్బుల కోసం ఇంట్లో వారిని చంపడానికి కూడా వెనకాడడం లేదు. బంధాలు బంధుత్వాలను కూడా మరిచి ప్రాణాలను తీస్తున్నారు. ఈ పెయిడ్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడి నేటి యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఇందులో ఎక్కువగా 20 నుండి 35 సంవత్సరాల వయస్కులు ఎక్కువగా ఉండడం అందరినీ ఆందోళన కలిగించే విషయం. ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి వారు ఇంటర్నెట్‌లో లేదా స్మార్ట్ ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లను వెతికి అందులోని రమ్మి, ఐపిఎల్ బెట్టింగ్, ఫ్రీ మనీ ఎర్నింగ్ యాప్స్ అని ఎన్నో యాప్‌లను ఉపయోగిస్తూ ఆన్ లైన్‌లో సరదాగా మొదలుపెట్టిన ఆటలు, చివరికి వాటికి అలవాటు పడి జీవితాన్ని బలి తీసుకునే దిశగా వెళ్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా టెలిగ్రామ్‌లో క్రికెట్ అనలిస్టు పేరుతో ఒకరు, సౌత్ ఇండియా కింగ్ పేరుతో మరొకరు విపరీతంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ప్రిడిక్షన్స్ ఇవ్వడం ద్వారా మీరు లాభాలు సంపాదించండంటూ తమ ఛానల్‌ను, బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా టెలిగ్రామ్, వాట్సప్‌లో గ్రూపులు ఓపెన్ చేస్తూ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌ను చాలా మంది ఓ వృత్తిగా ఎంచుకుంటున్నారు. కొందరికి అవి ఆన్‌లైన్ గేమ్స్ అని, క్రికెట్ బెట్టింగ్ అని తెలియకుండానే ఆ ఊబిలో చిక్కుకొని పోతున్నారు.కరోనా సమయంలో పిల్లలకు ఆన్ లైన్ క్లాసులు జరిగేవి. అలాంటి సమయంలో పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాలలో చదువుకునేటువంటి యువతీ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి లేనివారు ఈజీగా డబ్బులు సంపాదించాలనే యావతో ఆన్ లైన్ ఆటలకు అడిక్ట్ అయ్యి, వాటిపై ఇంట్రెస్ట్ చూపి, డబ్బులు డిపాజిట్ చేసి గేమ్ ఆడితే సంపాదించవచ్చు అన్న ఆశలతో అప్పులు చేసి, అప్పుల ఊబిలో కూరుకుపోయి కష్టపడి సంపాదించిన దాన్నంతా కూడా పోగొట్టుకుంటున్నారు. బెట్టింగులను ఆర్గనైజ్ చేసే వాళ్ళు మొదట్లో కావాలనే కొంత డబ్బును యూజర్లు గెలుచుకునేలా చేస్తారు. దీంతో ఉత్సాహంగా మరింత సొమ్ము తెచ్చి గేమ్స్ ఆడుతూ బెట్టింగ్ కడుతుంటారు. డబ్బులు పోగొట్టుకున్నా మళ్లీ రాకపోతాయని ప్రయత్నిస్తూ నిండా మునిగిపోతుంటారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో చాలా మంది యూత్ ఇలాగే నష్టపోయారు. ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు వివిధ రకాల యాప్‌లు , వెబ్ సైట్‌ల ద్వారా బిజినెస్ చేస్తున్నాయి. ఇప్పుడు గూగుల్, పేటీఎం, ఫోన్ పేలో ద్వారా కూడా ఈ ఆటలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని సంస్థలు పెయిడ్ గేమ్స్ ద్వారా గేమర్స్‌కి మనీ ఇస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీ వంటి గేమ్‌లకు రూ. 50 నుంచి కూడా డబ్బు పెట్టే చాన్స్ ఉంటుంది. ముందు కొంత అమౌంట్ గేమ్ ఆడే వారి అకౌంట్‌లోకి వస్తుంది. దీంతో పాటు గేమ్‌లకు రివార్డ్ ఇస్తూ ఆకర్షిస్తుంటారు. టి 20లు, వన్ డేలు, ఐపిఎల్, ఆఖరికి టెస్ట్ మ్యాచ్‌లు, ప్రో కబడ్డీ, రమ్మీ, పేకాట వీడియో గేమ్స్ ఇలా ఆన్ లైన్ మోసానికి బలవుతూ ఉన్నారు. ఇవేకాక ఆన్ లైన్ స్పాట్, బ్లాక్ జాక్, బక్కట్ పోకర్, తీన్ పట్టి, అందరు బహార్, ఆన్‌లైన్ క్యాష్‌ను ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో యాప్‌లు, ఆన్‌లైన్‌లో మోసాలు పెరిగిపోయి, మొదట్లో రూపాయల్లో ఆశపెట్టి వందల్లో లాభాలు చూపి, తర్వాత వేలల్లో ఆశపెట్టి లక్షలు దోచేస్తున్నారు. నేటి యువతీ యువకులకు పలు రకాల ఆటలపై ప్రజల్లో ఉన్న మోజును క్యాష్ చేసుకునేందుకు నకిలీ యాప్‌లను సృష్టించి, వాటి ద్వారా కూడా సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ బెట్టింగ్ ఆన్ లైన్ గేమ్‌ల ద్వారా, బెట్టింగ్ యాప్‌ల ద్వారా, ఇంకా కొన్ని యాప్‌ల గనుక చూస్తే ఇంకా ముందుకు వెళ్లి వారే రుణాలు ఇస్తూ మళ్లీ డబ్బులు కట్టించి అదే గేమ్‌కు బానిసగా కూడా చేస్తున్నారు.

స్మార్ట్ ఫోన్లు రాకముందు ప్రశాంతమైన జీవితం గడిపినటువంటి వారు స్మార్ట్ ఫోన్లు వచ్చిన తర్వాత జీవితాలను బలి తీసుకుంటున్నారు. ఈ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు చైనా, సౌదీ అరేబియా, అరబ్ దేశాల నుంచి ఆపరేటింగ్ చేస్తుంటారు. ఇటీవల చత్తీస్‌గఢ్ లో వెలుగు చూసిన మహాదేవ యాప్ కేసులో ఇదే విషయం తేటతెల్లమైంది. ప్రముఖులతో యాడ్స్ ఇప్పించడం అమాయకులను ముగ్గులోకి దించడం ద్వారా డబ్బులు వసూలు చేయడం, మొత్తంగా ఆటలకు బానిసలు చేయడం నిత్యకృత్యమైంది. ఇటీవల కాలంలో ఒక కలెక్టర్ దగ్గర పనిచేసేటువంటి గన్‌మెన్ సైతం అప్పుల ఊబిలో చిక్కి తన కుటుంబంతో సహా ప్రాణాలను కోల్పోయారు. ఇలా ఆన్‌లైన్ మోసాలతో దేశంలో కొన్ని వందల మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతున్నది. ఈ దారుణాలు జరుగుతున్నటువంటి క్రమంలో స్మార్ట్‌ఫోన్ల వాడకం తగ్గించడం మేలు. ఖాళీగా ఉంటూ ఏదైనా చూస్తున్న కొద్దీ ఏవేవో ప్రకటనలు, ఆకర్షించే బొమ్మలు, ఆటలు, మన డిస్‌ప్లే మీద ఆకర్షిస్తూ ఉంటాయి. మరి అలాంటి తరుణంలో వాటి జోలికి పోకుండా వాటిని యాపులను డౌన్‌లోడ్ చేసుకోకుండా ఉంటే మంచిది. వాటి మీద టచ్ చేస్తే ఆ యాప్‌లు డౌన్‌లోడ్ అయి మీ అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులు గానీ లేదా డబ్బులు పెట్టి నష్టపోయేటువంటి పరిస్థితి గానీ వస్తుంది. దానివల్ల ఇంట్లో అనర్థాలు, ఇబ్బందులు, అప్పుల గొడవలు, మనస్పర్థలు, ప్రశాంతత లేక ఆత్మహత్యల ఆలోచనలు వచ్చే ప్రాణాలనే బలి తీసుకునేటువంటి అవకాశం ఉంటుంది. అందుకే స్మార్ట్ ఫోన్‌లో కానీ, ఇంటర్నెట్‌లో కానీ తెలిసినటువంటి యాపులను వినియోగించడం మంచిది. తెలియని యాప్‌ల జోలికి వెళ్ళకూడదు. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ బారిన పడి లక్షల్లో అప్పులు చేసి తీర్చలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న ఘటనలు అధికంగా జరుగుతున్న వేళ ఈ యాప్స్ ప్రమోషన్‌తో పాటు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. అలాగే వారిపై చర్యలు తీసుకొని, ఉజ్వల భవిష్యత్తు వున్న భవితను కాపాడుదామని ఆశిద్దాం.

# అమరావతి, విశాఖలపై ఫోకస్

విజయవాడ, ఏప్రిల్ 2, కూటమి సర్కార్ అమరావతితో పాటు విశాఖ అభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టిందా.. విశాఖను ఆర్థిక రాజధానిగా మలిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందా.. అమరావతి, విశాఖను కూటమి సర్కార్ రెండు కళ్లుగా భావిస్తుందా. ఈ రెండు నగరాల అభివృద్ధిని బ్యాలెన్సింగ్ చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందా.. అమరావతి, వైజాగ్ డెవలప్‌మెంట్ కోసం ప్రభుత్వం ఏం చేయబోతోంది. ఏపీకి అద్భుతమైన రాజధానిని నిర్మించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల మంత్రం జపించినా కూటమికే జై కట్టారు ప్రజలు. వైసీపీ గెలిస్తే.. విశాఖ రాజధాని అవుతుందని తెలిసినా.. ఆ ప్రాంత ప్రజలు కూటమికే పట్టం కట్టారు. ఐతే విశాఖ ప్రజలు ఎక్కడ నిరుత్సాహ పడిపోకుండా కూటమి సర్కార్ పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తుందట.కూటమి సర్కార్ పవర్‌లోకి వచ్చిన డే వన్ నుంచి అమరావతి నిర్మాణపనుల విషయంలో యాక్షన్ ప్లాన్‌ని రెడీ చేసుకొని ముందుకు వెళ్తోంది. అదే సమయంలో రాయలసీమ ఉత్తరాంధ్రాకు కూడా సమన్యాయం చేసేలా ప్రణాళికలను రూపొందించిందట కూటమి సర్కార్. అమరావతితో పాటు విశాఖకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోంది. విశాఖను ఐటీ హబ్‌గానూ పారిశ్రామిక కేంద్రంగానూ తీర్చిదిద్దడానికి ఉన్న అన్ని అవకాశాల్ని వాడుకుంటోంది. అలా విశాఖపట్నం వాసుల కలలను నెరవేర్చే పనిలో సక్సెస్ అవుతోందని లోకల్ టాక్.విశాఖ పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేశ్.. ఈ ప్రాంతాన్ని ఐటీ హబ్‌గా మార్చుతామని ప్రకటించారు. విశాఖలో రానున్న ఐదేళ్లలో ఏకంగా 5 లక్షల ఐటీ ఉద్యోగాలు వచ్చేలా చూస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ నగరంగా, ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చిదిద్దుతామన్నారు. విశాఖ ఏపీకే గొప్ప నగరంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారువిశాఖ గురించి గొప్పగా చెప్పడమే కాకుండా విశాఖకు కూటమి ప్రభుత్వం ఏమి చేసింది ఏమి చేయబోతోంది క్లారిటీ ఇచ్చేశారు లోకేశ్. ఇలా విశాఖ రాజసం కానీ రాజధాని హోదా కానీ ఎక్కడా తగ్గకుండా ప్రభుత్వం ముందుకు వెళ్లేలా కనిపిస్తోందని లోకల్ పీపుల్స్ చర్చించుకుంటున్నారట.మంత్రి లోకేశ్ మొత్తం విశాఖ అభివృద్ధిపై ఫోకస్ పెడితే.. సీఎం చంద్రబాబు అమరావతి గురించి ఎక్కువగా చెబుతుంటారు. ఏ సభకు వెళ్లినా. ఏ కార్యక్రమానికి వెళ్లినా? అమరావతి అద్భుతంగా తీర్చుదిద్దుతామని చంద్రబాబు ప్రస్తావిస్తారు.ఇలా రెండు నగరాలను డెవలప్‌చేసేలా కూటమి సర్కార్ దూసుకెళ్తోందని అన్నివర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ విషయంలో విశాఖ జనాలు కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారట. ఏది ఏమైనా అమరావతి, విశాఖ రెండింటినీ కరెక్ట్‌గా బాలెన్స్ చేసుకుంటూ వెళ్తున్నారని బలమైన టాక్ జనాల్లోకి వెళ్లిపోయిందట.

# అప్పలరాజును వెంటాడుతున్న కేసులు

శ్రీకాకుళం, ఏప్రిల్ 2, శ్రీకాకుళం జిల్లాలో రాజకీయం అంతా ఇప్పుడు సీదిరి అప్పలరాజు చుట్టూనే నడుస్తోంది. ఒకప్పుడు మంత్రిగా ఉన్న ఆయన ఇప్పుడు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ సీదిరి అప్పలరాజును పోలీస్ కేసులు వెంటాడుతున్నాయి. తాజాగా ఆయనపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఢిల్లీరావు అనే వ్యక్తి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తులో జాప్యం జరుగుతుందంటూ శుక్రవారం పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేసినందుకుగాను కేసు నమోదు చేశారు పోలీసులు. విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో పాటు మరో 16 మందిపై కేసు నమోదు చేశారు.రాష్ట్రంలో ఎప్పుడూ పొలిటికల్ హీట్ తో రగిలిపోయే నియోజకవర్గాలలో పలాస నియోజకవర్గం ఒకటి. ఇక్కడ ఏ పార్టీ అధికారంలో ఉన్న నిత్యం ఏదో ఒక అంశంపై రచ్చ జరుగుతూ వార్తలలో ఉంటుంది ఈ నియోజకవర్గం. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు పక్కన పెడితే ఇక్కడి నేతలను పోలీసు కేసులు వెంటాడుతూ ఉంటాయి. ప్రతిపక్ష వైసీపీకి చెందిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు కేసులు నమోదయ్యాయి. వీటికి తోడు ఇప్పుడు తాజాగా మరో కేసు నమోదు కావడంతో కేసుల సంఖ్య నాలుగుకి చేరింది. తాజాగా పోలీసుల విధులకు ఆటంకం కల్పించారంటూ శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.పలాస మండలం నీలావతికి చెందిన ఢిల్లిరావు అనే పౌర హక్కుల సంఘం నేత అనుమానాస్పద మృతి కేసు విషయమై శుక్రవారం(మార్చి 28) మృతిని భార్య కమల, గ్రామ పెద్దలతో కలిసి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 3 నెలలు గడిచినా ఇప్పటికీ పోలీసులు మృతికి కారణం ఏంటనేది చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, మాజీ మంత్రికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దర్యాప్తు వేగవంతం చేసి నెల రోజుల్లో ఢిల్లి రావు మృతికి కారణం ఏంటనేది స్పష్టం చేస్తామని చివరకు పలాస ఆఖ వెంకట అప్పారావు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు అప్పలరాజు.అయితే అదే రోజు అదే పోలీస్ స్టేషన్ లో ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ జరగాల్సి ఉంది. కాసేపటిలో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కి ఎస్పీ చేరుకుంటారనగా మాజీ మంత్రి అప్పలరాజు నిరసనకు దిగారు. దీంతో గుంపుగా ధర్నా చేపట్టి పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో సహా మరో 16 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ అభియోగాలపై జిల్లాలో మూడు కేసులు నమోదు కాగా తాజాగా ఇపుడు ఆయనపై మరో కేసు నమోదయింది.తనపై పోలీసులు తాజాగా మరో కేసు నమోదు చేయటంపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఘాటుగానే స్పందించారు. మేము ధర్నా చేసామని మాపై ఈఎఫ్ఐ నమోదు చేస్తే.. ఢిల్లీ రావు మృతి చెంది మూడు నెలలైన కనీస వివరాలు వెల్లడించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులను ఏం చెయ్యాలని ప్రశ్నించారు. ఇది మీ రోజు.. తైతక్కలు ఆడండి మేం భరిస్తాం. కానీ మా రోజు వచ్చినపుడు మాత్రం ఇంతకన్నా గట్టిగా మీ చేత తైతక్కలాడిస్తాం అని మంత్రి పోలీసులను హెచ్చరించారు. ఈ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో తనపై నాలుగు కేసులు పెట్టారని, రానున్న నాలుగేళ్లలో ఇంకా తనపై ఎన్ని ఈఎఫ్ఐ లు వేయాల్సి వస్తాదో అని అన్నారు.తెప్పల ఢిల్లీరావు అనే ఉద్దానం వాసి మృతి కేసులో నిజనిజాలు వెల్లడించండని అనేకసార్లు డిఎస్పీకి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. పోలీసులు రెండు రోజుల్లో, వారం రోజుల్లో చెబుతామని చెప్పి ఎంతకీ తేల్చకపోతే తాము వెళ్లి స్టేషన్ ముందు ధర్నా చేశామని చెప్పారు. ప్రశ్నించే వారిపై ఈఎఫ్ఐ లు వేస్తామంటే అదేం పరిపాలన అని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఖచ్చితంగా గట్టిగా సమాధానం చెప్పే రోజు వస్తాదని అన్నారు. మరోవైపు, మాజీ మంత్రి అప్పలరాజు తోపాటు మరో 16 మందిపైన పోలీసులు కేసు నమోదు చేయటంపై మృతుడు ఢిల్లిరావు భార్య తెప్పల కమల సైతం స్పందించారు. 50 ఏళ్లకే నా భర్తను దారుణంగా చంపేశారని, దానిపై పోలీసుల నుండి సరైన రెస్పాన్స్ లేకపోతే ఎస్పీకి వినతి పత్రం ఇచ్చేందుకు గ్రామ పెద్దలు, మిగతా సర్పంచులతో కలిసి వెళ్ళానని కమల చెప్పారు. తనకు న్యాయం చేయండి అని ఎస్పీ కలిసి అడగడానికే తాము వెళ్ళామని చెప్పారు. తన భర్త చనిపోయాక 3నెలలుగా తాను, తన కొడుకు దిక్కులేని వారీగా ఉంటున్నామనిఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా మాపై కేసులు పెట్టి ఈరోజో రేపో మమ్మల్ని కూడా చంపేసేటట్టు ఉన్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఇదిలావుంటే, మరో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు పంపారు. క్వార్జ్ అక్రమంగా తరలించారా? లేదా? సోమిరెడ్డి ఆరోపణల్లో నిజమెంత? స్టేషన్‌కు వచ్చి సమాధానం ఇవ్వండి అంటూ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. నెల్లూరు జిల్లా తాటిపర్తిలో రుస్తుం మైన్స్ కేసులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసు ఇచ్చిన పోలీసులు.. విచారణకు రావాలంటూ సూచించారు. నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు కాకాని ఇంటికి వెళ్లిన సమయంలో ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇంటి గేటుకు నోటీసులు అంటించారు.రుస్తుం మైన్స్ కేసులో ఇప్పటికే ఏడుగురిపై ఈఎఫ్ఐ నమోదు చేసిన పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో కాకాని పేరును ఏ4గా చేర్చారు. పొదలకూరు మండలం తాటిపర్తి రుస్తుం మైన్స్‌లో అక్రమంగా వైట్ క్వార్జ్ తరలించారంటూ 2024లో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో పాటు క్వారీ వద్ద నిరసన చేపట్టారు. ఆ కేసుకు సంబంధించి ప్రస్తుతం విచారణ చేస్తున్న పోలీసులు.. కాకాని గోవర్ధన్ రెడ్డిని విచారణకు పిలిచారు. ఈ కేసులో కాకాని ఇప్పటికే ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. తనపై తప్పుడు కేసు పెట్టారని ఇప్పటికే ఆరోపించిన కాకాని ఎలాంటి విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. నోటీసులు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో కాకాని అందుబాటులో లేరు. మరి పోలీసుల నోటీసులపై ఏ విధంగా స్పందిస్తారు? విచారణకు హాజరు అవుతారా లేదా ఉన్న ఉత్కంఠ నెలకొంది.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై రోజుకో ట్విస్ట్

విశాఖపట్టణం, ఏప్రిల్ 2, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై రోజుకో ట్విస్ట్ వెలువడుతూనే ఉంది. ఇటీవలే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై తమ స్టాండ్ ఏమీ మారలేదు అంటూ కేంద్రం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దీనిపై అక్కడి కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే లేటెస్ట్ గా విశాఖ ఉక్కు పరిశ్రమను బలోపేతం చేసే అంశంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కేంద్ర బృందం భేటీ అయింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ముఖ్యమంత్రి నివాసంలో చర్చలు జరిపింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత తదనంతర పరిణామాలపైనా, తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ... రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేందుకు తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, ఆర్థిక సాయం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్రానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణ వ్యయం తగ్గించుకోవడంతో సమర్థత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారని ఆయన కార్యాలయం తెలిపింది. ఈ సమావేశంలో ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీ సీఎండీ అమితవ ముఖర్జీ, ఆర్ఐఎన్ఎల్ ఇన్చార్జ్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ సీఎండీ ఎస్కే వర్మ, ఎంఎస్‌టీసీ లిమిటెడ్ సీఎండీ మనోబేంద్ర ఘోషల్ పాల్గొన్నారు.

కావలసింది కాప్టివ్ మైన్ : కార్మిక సంఘాలు

వైజాగ్ స్టీల్ ప్లాంట్ను బలోపేతం చేయడం పై ప్రభుత్వాలు ముందుకు రావడం సంతోషమే అయినా వైజాగ్ స్టీల్ ప్లాంట్ బతకాలంటే దానికంటూ ప్రత్యేకమైన గనుల కేటాయింపు జరగాల్సిందేనని వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ కార్మిక సంఘాలు అంటున్నాయి. ప్యాకేజీలతో తాత్కాలికంగా అప్పులు తీరినా శాశ్వతం గా స్టీల్ ప్లాంట్ లాభాల్లోకి రావాలంటే ముడి ఖనిజ కేటాయింపు మాత్రమే మార్గమని వారు చెబుతున్నారు. ప్రభుత్వాలు కూడా అదే మాట చెబుతున్నాయి. ప్రభుత్వ కార్యాచరణ కూడా ఆ దిశగానే ఉండాలని ఆంధ్ర ప్రజల కోరిక.

# ఏటీఎం కార్డుల తరహాలో రేషన్ కార్డులు

విజయవాడ, ఏప్రిల్ 2, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఏటీఎం కార్డు సైజులో ఉండే కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని వెల్లడించారు. ఈ కొత్త స్మార్ట్ రేషన్‌కార్డుల్లో క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లు ఉంటాయని నాదెండ్ల మనోహర్ తేల్చి చెప్పారు. కొత్త రేషన్ కార్డుల జారీ సహా వివిధ అంశాలపై ఏపీ సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాకు వివరించారు. ఈ స్మార్ట్ కార్డులో కుటుంబ సభ్యులకు సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయని.. అది రేషన్ కార్డుగా కాకుండా ఫ్యామిలీ కార్డుగా ఉంటుందని తెలిపారు.ఇక రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు సంబంధించి కూడా మంత్రి నాదెండ్ల వివరించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యులను జోడించడం.. ఉన్నవారి పేర్లను తొలగించడం.. స్ప్లిట్ కార్డులు అప్లై చేసుకునేందుకు ఆప్షన్లు ఇస్తామని మంత్రి తెలిపారు. ఈ-కేవైసీ పూర్తైతే ఎంతమందికి రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మనోహర్ చెప్పారు. ఈ నెలాఖరులోగా ఈ-కేవైసీ పూర్తి చేస్తామని.. ఆ తర్వాత కొత్త రేషన్ కార్డులపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. మరోవైపు.. మంగళవారం నుంచే దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైనట్లు మంత్రి వివరించారు.రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు తీసుకువెళ్లి తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని వెల్లడించారు. అదే సమయంలో వాట్సాప్ ద్వారా కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించినట్లు పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా 16 వేల మంది రైతులు ఇప్పటివరకు ధాన్యాన్ని విక్రయించారని తెలిపారు. రైతులకు గన్నీ బ్యాగుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు భరోసా కల్పించేలా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల అకౌంట్లలో నగదు జమ చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కన్నా 20 శాతం అధికంగా తాము ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు.రాష్ట్రంలో బియ్యం అక్రమ రవాణాలో 65 వేల మెట్రిక్ టన్నులను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. మిల్లర్ అసోసియేషన్‌తో కూడా సమావేశాలు పెట్టినట్లు చెప్పారు. కాకినాడలో 3 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి.. ఎప్పటికప్పుడు చెకింగ్ జరుగుతోందని వెల్లడించారు.

స్కూళ్లు, హాస్టళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# ఎన్నాళ్లీ ఎదురు చూపులు

నెల్లూరు, ఏప్రిల్ 2, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటి పోతుంది. త్వరలో ఏడాది పాలన పూర్తి కావస్తుంది. అయినా ఇప్పటి వరకూ నామినేటెడ్ పోస్టుల భర్తీ కొంత వరకే జరిగింది. రెండు విడతలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినా కూటమిలోని జనసేన, బీజేపీతో పాటు తమ పార్టీ నేతలకు పంచాల్సి రావడంతో అందరికీ అవకాశం ఇవ్వలేకపోయారు. ఇప్పుడు మూడో దఫా జాబితాను విడుదల చేస్తామని సిద్ధంగా ఉండాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఉగాది నాటికి మూడో విడత నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తారని అందరూ భావించారు. కానీ ఉగాది వెళ్లి పోయినా నామినేషన్ పోస్టుల ఊసే లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లలో నిరాశ కనపడుతుంది.వచ్చే మహానాడుకు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. మహానాడుకు ఇంకా రెండు నెలలకు పైగానే సమయం ఉంది. గత ఏడాది సెప్టెంబరులో తొలి జాబితాను చంద్రబాబు విడుదల చేశారు. మొత్తం ఇరవై కార్పొరేషన్లను నాడు భర్తీ చేశారు. దాదాపు తొంభయి తొమ్మిది మందికి పదవులు లభించాయి. రెండో విడత నామినేటెడ్ పోస్టులను గత ఏడాది నవంబరులో భర్తీ చేశారు. 59 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. గత ఎన్నికల్లో సీట్లను త్యాగం చేసిన వారితో పాటు పార్టీ కోసం శ్రమించిన వారికి పదవులను ఇస్తామని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. ఇందుకోసం ఎమ్మెల్యేల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటానని, వారి నుంచి పూర్తి స్థాయిలో పేర్లు అందలేదని కూడా చంద్రబాబు చెప్పారు.తాజాగా మూడో విడతగా ఏఎంసీ ఛైర్మన్ లతో పాటు మార్కెట్ కమిటీలతో పాటు దేవాదాయాలకు చెందిన కమిటీలను కూడా భర్తీ చేస్తామని చంద్రబాబు చెప్పారు. దీనిపై తమ్ముళ్లు ఆశలు పెట్టుకున్నారు. ఏడాది చూస్తుండగానే గడచిపోయిందని, ఇప్పటి వరకూ తమకు గుర్తింపు లభించలేదని వారు అంటున్నారు. కొన్ని రోజులుగా చంద్రబాబు నియోజకవర్గాల నుంచి నివేదికలను తెప్పించుకుని ఆయన కసరత్తు చేస్తున్నారు. మూడో విడత కూడా పూర్తిగా భర్తీ చేసే అవకాశం కనిపించడం లేదు. కొన్ని ఖాళీలుగా ఉంచి అసంతృప్త నేతలకు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. నామినేటెడ్ పోస్టులకు అరవై వేల పైచిలుకు దరఖాస్తులు రావడంతో వాటిని వడపోత పట్టేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు.చిన్నదైనా, పెద్దదైనా నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేస్తే దాని బాధ్యతలను చేపట్టాలని చంద్రబాబు ముందుగానే నేతలకు సంకేతాలు పంపారు. టిక్కెట్లు కోల్పోయిన వారితో పాటు పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి మాత్రమే నామినేటెడ్ పోస్టులను గుర్తించి భర్తీ చేయాలన్న నిర్ణయంతో పార్టీ అధినేత చంద్రబాబు ఉన్నారు. అయితే ఇందులో కూడా బీజేపీ, జనసేనలకు కొన్ని కేటాయింపులు జరపాల్సి రావడంతో పాటు సామాజికవర్గాల వారీగా నియామకాలు చేపట్ట వలసి ఉండటంతో కసరత్తు సుదీర్ఘంగా సాగుతుంది. ఉగాది నాటికి గుడ్ న్యూస్ అందుతుందని భావించిన తెలుగు తమ్ముళ్లకు భర్తీ చేయకపోవడంతో నిరాశ ఎదురయింది. దీంతో టీడీపీ లో నామినేటెడ్ పోస్టుల భర్తీ ఎప్పుడు? అన్నది చర్చగా మారింది.

# జనసేనలో పెరుగుతున్న ఆశవాహులు

విశాఖపట్టణం, ఏప్రిల్ 2, జనసేన కూటమిలో మిత్రపక్షంగా ఉండి అధికారంలోకి వచ్చింది. పవన్ కల్యాణ్ తో పాటు ముగ్గురు మంత్రులు అయ్యారు. ఇద్దరికి ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే మరో ఇద్దరు కీలక నేతలు వెయిటింగ్ లో ఉన్నారు. జనసేన పార్టీ లో కీలకంగా ఉన్న బొలిశెట్టి సత్యనారాయణతో పాటు శివశంకర్ లు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికలలోనూ వారికి ఎక్కాడ ఎమ్మెల్యే సీట్లు దక్కలేదు. అయితే అధికారంలోకి రావడంతో తమకు కీలకమైన నామినేటెడ్ పదవులు కానీ, ఎమ్మెల్సీ పదవులు కానీ వస్తాయని ఆశించారు. కానీ ఇద్దరు నేతలకు మాత్రం పది నెలల నుంచి పవన్ కల్యాణ్ నిర్ణయాలు నిరాశపరుస్తున్నాయనే చెప్పాలి. ఎందుకంటే వారిద్దరూ ఉత్తరాంధ్రలో పార్టీకి అండగా నిలిచిన వారిలో ముఖ్యులు కానీ ఇప్పటి వరకూ వారికి ఏ పదవి దక్కలేదు. అనేక నెలలుగా ఎదురు చూస్తున్న వారికి ప్రతి సారీ నిరాశ ఎదురవుతుంది. అసలు పవన్ కల్యాణ్ దృష్టిలో వీరున్నారా? లేదా? అన్నది కూడా అనుమానంగానే ఉంది. ఎందుకంటే సామాజికవర్గం తేడా కొడుతుందని చెబుతున్నారు. ఇప్పటికే అన్ని పదవులు ఒకే సామాజికవర్గానికి చెందిన వారికి ఇవ్వడంపై కూడా ఇతర సామాజికవర్గాల వారు కొంత ఇబ్బంది పడే అవకాశముందన్న అంచనాలు వీరి పదవుల ఆశలపై నీళ్లు కుమ్మరిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తమకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించినా సామాజికవర్గం అడ్డుగా వస్తుందేమోనన్న ఆందోళన వారిలో నెలకొంది. త్వరలో ఏ పోస్టు ఖాళీ అయినా వీరికి అవకాశం వస్తుందా? రాదా? అన్నది అనుమానంగానే ఉంది.శివశంకర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ 2018లో స్వచ్ఛంద పదవి విరమణ చేసి జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన ఆయన తొలుత హైడ్రో జియాలజిస్ట్ గా పని చేశారు. 1995లో గ్రూప్ 1కు ఎంపికై వాణిజ్య పన్నుల శాఖలో పలు ముఖ్య బాధ్యతలను నిర్వర్తించారు. అంబేద్కర్, పూలే సిద్ధాంతాలతో ప్రభావితమైన శివశంకర్ శ్రీకాకుళంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆలోచన విధానాలకు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై 2018లో ఉద్యోగానికి రాజీనామా చేసి జనసేనలో చేరారు. అప్పటి నుంచి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాలుపంచుకొంటూ, పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం పార్టీ ప్రధాన అధికార ప్రతినిధిగా ఉన్నారు. కానీ శివశంకర్ కు ఇంత వరకూ పార్టీ పదవి తప్ప ఎలాంటి పదవి దక్కలేదు.మరో కీలక నేత బొలిశెట్టి సత్యనారాయణ. ఈయన విశాఖపట్నానికి చెందిన నేత. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంనుండి 16వ లోక్‌సభకు పోటీ చేయలేకపోయారు. ఆయన 2014 భారత సార్వత్రిక ఎన్నికల్లో భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోయారు. ఆయన వృత్తి రీత్యా వ్యాపారవేత్త. తర్వాత జనసేనలో చేరి కీలకంగా మారారు. పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఆయనపార్టీలో చేరి ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేశారు. పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు జనసేన గొంతుగా మారారు. పవన్ కల్యాణ్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని ఆయన సమర్థించుకుంటూ వస్తున్నారు. కానీ గత పది నెలల నుంచి ఆయన పెద్దగా యాక్టివ్ లేకపోవడం గమనార్హం. ఎందుకంటే.. పదవి వస్తుందని ఆశపెట్టుకున్న బొలిశెట్టి సత్యనారాయణ గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో పాటు నామినేటెడ్ పదవి కూడా రాకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. అయినా ఆయన తాను జనసేనలోనే కొనసాగుతానని, పవన్ కల్యాణ్ వెంటే నడుస్తునానని చెబుతున్నారు.

# ప్రమాదమే... హత్య కాదంటున్న పోలీసులు

రాజమండ్రి, ఏప్రిల్ 2, తూర్పు గోదావరి జిల్లాలో పాస్టర్ ప్రవీణ్ మృతిపై మిస్టరీ ఇంకా వీడలేదు. అయితే ఆయన హైదరాబాద్ నుంచి రాజమండ్రికి బుల్లెట్ పైన రావడంతో విజయవాడ వచ్చేసరికి నీరసంగా కనిపించారని ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. ఆయన మీద వస్తున్న ఆరోపణలను ఎస్ ఐ సుబ్బారావు కొట్టిపారేశారు. ఎండకు దూర ప్రాంతం ప్రయాణించినందున వడదెబ్బ తగిలి ఉండవచ్చని, తాము విశ్రాంతి తీసుకోవాలని కోరినా వినలేదని చెప్పారు. నీరసంగా ఉన్న పాస్టర్ ప్రవీణ్ ను ఎస్ఐ సుబ్బారావు గమనించి రామవరప్పాడు రింగ్ రోడ్డు సమీపంలోని పార్కులో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మూడు గంటల విశ్రాంతి తీసుకున్న తర్వాత టీ కూడా ప్రవీణ్ తాగారని చెబుతున్నారు. అక్కడే ఉన్న టీ కొట్టు యజమాని బుల్లెట్ బండికి హెడ్ లైట్ ఊడపోవడంతో దానిని తాడుతో కట్టేందుకు ప్రయత్నించారు. అయితే తాడుతో కడితే నిలబడదని భావించి ఇనుప చువ్వను తెచ్చేందుకు టీ కొట్టు యజమాని వెళ్లారు. ఎస్.ఐ సుబ్బారావు కూడా రాత్రికి ఇక్కడ లాడ్జిలో విశ్రాంతి తీసుకుని రేపు ఉదయం బైక్ పై వెళ్లవచ్చని పాస్టర్ ప్రవీణ్ ను కోరారు. హెడ్ లైట్ లేకుండా జాతీయ రహదారిపై రాజమండ్రి వరకూ ప్రయాణించడం కష్టమని కూడా సుబ్బారావు ప్రవీణ్ కు సూచించారు. అన్నింటికీ కూల్ గా నే సమాధానమిచ్చిన పాస్టర్ ప్రవీణ్ తలాడించడంతో ఎస్ ఐ సుబ్బారావు తాత్కాలికంగా రిపేర్ చేయించుకుని వెళ్లాలని కూడా సూచించారని చెబుతున్నారు... కానీ టీ కొట్టు యజమాని, ఎస్ఐ సుబ్బారావులు పక్కకు వెళ్లడంతో పాస్టర్ ప్రవీణ్ వినకుండా రాజమండ్రికి వేగంగా బయలుదేరి వెళ్లారు. తనకు రాజమండ్రిలో అత్యవసర పని ఉండటంతోనే పాస్టర్ ప్రవీణ్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అదే ఆయన పాలిట మృత్యువుగా మారింది. ఒకవైపు నీరసం, మరొకవైపు వడదెబ్బ వెరసి కలసి పాస్టర్ ప్రవీణ్ ప్రమాదానికి గురయ్యారని పోలీసులు ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. మరొక వైపు పాస్టర్ ప్రవీణ్ ది హత్యగా ఆరోపిస్తున్న వారు తమ వద్ద ఆధారాలుంటే సమర్పించాలని,వాటి ప్రకారం చర్యలు తీసుకుంటామని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీతెలిపారు. దాదాపు రెండు వందల సీసీ కెమెరాలను పరిశీలించడం, ప్రత్యక్ష సాక్షులను విచారించిన తర్వాత అలసటతో బయలుదేరిన ప్రవీణ్ మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

# మోడీ రిటైర్మెంట్ చర్చ-రచ్చ



ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయ సందర్శన దేశ రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది. బీజేపీ రాజ్యాంగం ప్రకారం 2025 సెప్టెంబర్లో మోడీ ప్రధాని పదవి నుంచి దిగిపోవచ్చని.. ఈ విషయం చెప్పేందుకు ఆయన ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిశారని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్స్?లో కొత్త చర్చకు తెరలేపాయి. అంతేకాకుండా ఆర్ఎస్ఎస్ మోడీ వారసుడిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైందన్న రౌత్ కామెంట్స్? బీజేపీ వర్గా?ల్లోనూ హాట్ టాపిక్?గా మారాయి. నిజంగానే మోడీ ప్రత్యమ్నాయానికి ఆర్ఎస్ఎస్ కసరత్తు మొదలుపెట్టింది..? అదే నిజం అయితే ఎవరికీ అవకాశం దక్కుతుంది..? అన్న చర్చలు ఊపందుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్ అవుతున్నారని ఉద్ధవ్ బాల్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీ నేత సంజయ్ రౌత్ అన్నారు. "మోదీ సెప్టెంబర్ నెలలో రిటైర్ అవుతున్నారు. అందుకే ఆయన ఈ 10-11 ఏళ్లలో ఎన్నడూ లేనిది కొత్తగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడే తన రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను కలిసి టాటా బైబై చెప్పడానికే మోదీ అక్కడికి వెళ్లారు" అని సంజయ్ అభిప్రాయపడ్డారు. అంతేకాదు... దేశ నాయకత్వంలో, బీజేపి నాయకత్వంలోనూ ఆర్ఎస్ఎస్ కూడా మార్పును కోరుకుంటోంది అని మరో బాంబు పేల్చారు ప్రధానిగా మోదీ సమయం అయిపోయిందని సంజయ్ రౌత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ కూడా కేంద్రంలో, బీజేపిలో నాయకత్వ మార్పును కోరుకోవడమే అందుకు కారణంగా ఆయన చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం పర్యటన గురించి సోమవారం ముంబైలో మీడియాతో మాట్లాడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పుడు వాజ్‌పేయ్... ఇప్పుడు మోదీ ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాగపూర్ పర్యటనకు వచ్చారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలిరాం హెగ్డెవార్ జ్ఞాపకార్థం నిర్మించిన హెగ్డెవార్ స్మృతి మందిర్‌కు వెళ్లి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. ఇలా ప్రధాని స్థాయిలో ఉన్న వారు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి కూడా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు మోదీ కూడా రావడాన్ని ఆయన రిటైర్మెంట్ ప్లాన్స్‌కు ముడిపెడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. సంజయ్ రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోదీతో పాటు బీజేపి అధినాయకత్వం ఎలా స్పందిస్తుందనేదే ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఆర్ఎస్ఎస్, బీజేపి స్నేహం ఆర్ఎస్ఎస్ బీజేపీకి అనుబంధ సంస్థగా పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. బీజేపిలో పెద్ద పెద్ద నాయకులుగా ఎదిగిన వారిలో చాలామంది నాయకులు ఒకప్పుడు ఆర్ఎస్ఎస్‌లో చేరి అక్కడ అంచెలంచెలుగా ఎదిగిన వారే. ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి గెలుపులో ఆర్ఎస్ఎస్ పాత్ర ఎంతో కీలక పాత్ర పోషించిందని బీజేపి నాయకులే అంగీకరించారు. అంతేకాదు... బీజేపి నాయకత్వంపై ఆర్ఎస్ఎస్ ప్రభావం ఉంటుంది అనే విమర్శలు కూడా ఉన్నాయి. తాజాగా సంజయ్ రౌత్ వ్యాఖ్యలు కూడా అందులోంచి వచ్చినవే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మోదీ తర్వాత ప్రధాని రేసులో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ ముందు వరుసలో ఉన్నట్లు కమలం పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ప్రధాని పదవి.. తన రాజకీయ భవిష్యత్?పై సీఎం యోగి ఆదిత్య నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు పార్టీ హై కమాండ్ నుంచి అనుకూల సంకేతాలు ఉన్నాయా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రాజకీయాలు నాకు పూర్తి కాల ఉద్యోగం కాదని.. నేను ఒక యోగినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం నేను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని. పార్టీ హైకమాండ్ నన్ను ఉత్తరప్రదేశ్ ప్రజల కోసం ఇక్కడ ఉంచింది. రాజకీయాలు నాకు పూర్తి ఉద్యోగం కాదు. ప్రస్తుతం నేను ఇక్కడ పనిచేస్తున్నా. దీనికి కూడా ఒక కాలపరిమితి ఉంటుంది. కానీ వాస్తవానికి నేను ఒక యోగిని" అని పేర్కొన్నారు. అలాగే బీజేపీ హై కమాండ్?తో తనకు విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపైన యోగి క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పెద్దలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని.. అదంతా ఫేక్ ప్రచారమని కొట్టిపారేశారు. పార్టీ అధిష్టానమే నాకు సీఎం పదవి ఇచ్చింది. అలాంటప్పుడు కేంద్ర నాయకులతో నాకు విభేదాలు ఉంటే నేను ఇక్కడ సీఎం పదవిలో ఎలా ఉంటానని ప్రశ్నించారు. ప్రధాని మోదీ పీఎం హోదాలో తొలిసారి 2025, మార్చి 30న మహారాష్ట్ర నాగ్?పూర్?లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్‌కు ఆయన నివాళులర్పించారు. ఆర్ఎస్ఎస్ భారతదేశ సాంస్కృతిక, సైద్ధాంతిక వారసత్వాన్ని సూచించే మహా వృక్షమని అభివర్ణించారు. అలాగే.. నాగ్?పూర్?లో దివంగత ఖీూ చీఫ్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అలియాస్ గురూజీ జ్ఞాపకార్థం స్థాపించిన మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్?కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

# 38 సొరంగాలు.. 927 వంతెనలు దాటుకుంటూ..

## వందే భారత్ ట్రైన్

శ్రీనగర్, ఏప్రిల్ 2, (న్యూస్ పల్స్) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న కాత్రా నుండి కాశ్మీర్‌కు మొదటి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించనున్నారు. దీనితో 272 కి.మీ. పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. జమ్మూ రైల్వే స్టేషన్‌లో మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున జమ్మూ-కాత్రా-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మొదట కాత్రా నుండి నడుస్తుంది. రైలు లింక్ ప్రాజెక్ట్ గత నెలలో పూర్తయిందని అధికారులు తెలిపారు. జనవరిలో కాత్రా- కాశ్మీర్ మధ్య రైలు సేవను రైల్వే భద్రతా కమిషనర్ ఆమోదించారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ జమ్మూ అండ్ శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, ఈ ప్రాంతానికి ఆధునిక, సమర్థవంతమైన రైలు సేవలను అందిస్తుందని అధికారులు చెబుతున్నారు.దీని గురించి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న ఉధంపూర్ చేరుకుంటారు. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనను ఆయన సందర్శించి ప్రారంభిస్తారు. దీని తర్వాత ఆయన కాట్రా నుండి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు. దీనితో కాశ్మీర్‌కు ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ కోసం చాలా కాలంగా ఉన్న డిమాండ్ నెరవేరుతుంది. ప్రస్తుతం లోయలోని సంగల్దాన్, బారాముల్లా మధ్య, అలాగే కాట్రా నుండి దేశవ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాలకు మాత్రమే రైలు సేవలు నడుస్తున్నాయని తెలిపారు.

కాశ్మీర్‌ను రైలు ద్వారా అనుసంధానించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 1997లో ప్రారంభమైందని అధికారులు తెలిపారు. కానీ భౌగోళిక, భౌగోళిక, వాతావరణ సంబంధిత సవాళ్ల కారణంగా దీని పూర్తి ఆలస్యం అయింది. ఈ ప్రాజెక్టులో మొత్తం 119 కి.మీల పొడువునా 38 సొరంగాలు ఉండగా, వీటిలో 12.75 కి.మీల మేర నిర్మించిన టీ-49 సొరంగం అత్యంత పొడవైనది. అలాగే, ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో 927 వంతెనలు సైతం ఉన్నాయి. వీటిలో చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన కూడా ఉంది. దీని ఎత్తు 359 మీటర్లు కాగా, పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 35 మీటర్లు ఎక్కువ.

# ఎస్ఎల్‌బిసిలో మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన



**ప్రజాబలం ప్రతినిధినాగర్‌కర్నూల్ ఏప్రిల్ 2** ఎస్ఎల్‌బిసిలో ప్రమాదం జరిగి 40 రోజులు దాటుతున్న వేళ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రమాదం జరగడం అత్యంత బాధకరమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లిస్తామని.. మరో 15 రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం ఆయన ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయక చర్యలను పరిశీలించారు.అయితే ఈ ప్రాజెక్టును ఎన్ని ఇబ్బందులు ఎదురైన పూర్తి చేస్తామని తెలిపిన మంత్రి ప్రమాద్‌ంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోగా.. ఇద్దరి మృతదేహాలను ఇప్పటివరకూ బయటకు తీశారు. మిగితా మృతదేహాలను ఇంకా గుర్తించాల్సి ఉంది.

# సుహాసినికే టీడీపీ పగ్గాలు

హైదరాబాద్, ఏప్రిల్ 2, తెలుగుదేశం పార్టీని మరో 50 ఏళ్ల పాటు ముందుకు తీసుకెళ్లాలి అన్నది చంద్రబాబుప్లాన్. తన వయసు రీత్యా ఆయన భవిష్యత్తు ప్రణాళిక వేస్తున్నారు. నారా లోకేష్ ను ప్రమోట్ చేస్తూనే.. నందమూరి కుటుంబాన్ని కొలుపుకేల్లాలని భావిస్తున్నారు. తద్వారా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దే పనిలో పడ్డారు చంద్రబాబు ఏపీ రాజకీయాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. అటు వెండితెరను సైతం ఏలింది ఆ కుటుంబం. అయితే ఇప్పుడు నందమూరి కుటుంబం నుంచి సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేదు. అదే ఆ కుటుంబ అభిమానులకు లోటు. తెలుగుదేశం పార్టీలో నందమూరి కుటుంబం ప్రాతినిధ్యం పెరగాలన్నది వారి నుంచి వస్తున్న డిమాండ్. అయితే దీనిని పరిగణలోకి తీసుకున్నారట చంద్రబాబు. అందుకే నందమూరి కుటుంబానికి కీలక బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మరోవైపు నందమూరి కుటుంబంలో ఉన్న విభేదాలు ఒక్కొక్కటి సమసి పోతుండగా.. తామంతా ఒక్కటేనని చెప్పేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొన్నటికి మొన్న నారా లోకేష్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీ తో హల్చల్ చేశారు. అది మరవక ముందే నందమూరి కళ్యాణ్ రామ్ టిడిపి జెండా చేత పట్టుకొని సందడి చేశారు. తద్వారా విభేదాలు అన్నవి ఊహాగానాలే తప్ప.. నిజం కాదని తేల్చి చెప్పే ప్రయత్నం చేశారు.గత కొద్దిరోజులుగా నందమూరి యువ హీరోలు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ లు తెలుగుదేశం పార్టీకి దూరంగా ఉన్నారు. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ సైతం వారిని పట్టించుకున్న దాఖలాలు లేవు. వారి ప్రస్తావన కూడా తేవడానికి ఆయన ఇష్టపడడం లేదు. విభేదాలు తారాస్థాయికి చేరిపోయాయి అన్నది పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే బాలకృష్ణకు పద్మ అవార్డు లభించింది. బాల బాబాయ్ అంటూ జూనియర్ ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణ్ రామ్ అయితే తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీని మరో 50 ఏళ్ల పాటు ముందుకు తీసుకెళ్లాలి అన్నది చంద్రబాబు ప్లాన్. తన వయసు రీత్యా ఆయన భవిష్యత్తు ప్రణాళిక వేస్తున్నారు. నారా లోకేష్ ను ప్రమోట్ చేస్తూనే.. నందమూరి కుటుంబాన్ని కొలుపుకేల్లాలని భావిస్తున్నారు. తద్వారా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దే పనిలో పడ్డారు చంద్రబాబు. ప్రస్తుతం సినిమాల్లో బిజీగా ఉన్నారు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్. వారిని ఇబ్బంది కలిగించకుండా నందమూరి కుటుంబాన్ని ఉపయోగించుకోవాలన్నదే చంద్రబాబు వ్యూహంగా తెలుస్తోంది.

తెలంగాణలో టిడిపిని బలోపేతం చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. 2023 ఎన్నికలకు ముందు తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ఉండేవారు. అయితే ఆ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఆయన పార్టీ నుంచి బయటికి వెళ్లిపోయారు. అప్పటినుంచి తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు పదవి ఖాళీగా ఉంది. ఆ పదవిని నందమూరి కుటుంబానికి ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని కి బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఆమె 2018 ఎన్నికల్లో టిడిపి తరఫున కూకట్పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. పార్టీలో చాలా యాక్టివ్ గా ఉంటూ వచ్చారు. అందుకే ఆమెకు బాధ్యతలు అప్పగించడం ద్వారా నందమూరి కుటుంబాన్ని కలుపుతున్నట్లు సంకేతాలు ఇవ్వనున్నారట చంద్రబాబు. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# యోగి వర్సెస్ స్టాలిన్...

లక్నో, ఏప్రిల్ 2, జాతీయ విద్యా విధానంలోని త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మధ్య వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని కొన్ని పాఠశాలల్లో తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, బెంగాలీ, మరాఠీ వంటి భాషలను బోధిస్తున్నామని, దీనివల్ల ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టిస్తున్నామని ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. 'ఇలా చేయడం వల్ల రాష్ట్రం చిన్నదైపోతుందా?' అని ప్రశ్నిస్తూ, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పించారు. స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం స్టాలిన్ త్రిభాషా విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని, ఇది యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఆరోపించారు.యోగి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం స్పందించారు. 'యూపీలో తమిళం బోధించే ఉపాధ్యాయులు ఎంత మంది ఉన్నారు? తమిళం నేర్చుకునేందుకు ఎంత మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు?' అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. తమిళనాడు విద్యార్థులు హిందీని తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం లేదని, రాష్ట్రానికి వచ్చే కార్మికులు తమిళం నేర్చుకోవాలని, హిందీని బలవంతంగా రుద్దే ఆలోచనను విరమించాలని ఆయన డిమాండ్ చేశారు.త్రిభాషా విధానంపై యోగి, స్టాలిన్ మధ్య ఇటీవల మాటల యుద్ధం తీవ్రమైంది. స్టాలిన్ ఓటు బ్యాంకు భయంతోనే ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని యోగి విమర్శించగా, స్టాలిన్ దీనిని 'పొలిటికల్ డార్క్ కామెడీ'గా అభివర్ణించి ఎద్దేవా చేశారు. ఔఇఖ?2020లోని త్రిభాషా సూత్రం ప్రకారం, విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవాలి, అందులో రెండు జాతీయ భాషలు ఉండాలని కేంద్రం చెబుతోంది. అయితే, హిందీని బలవంతంగా రుద్దడానికే ఈ విధానం తెచ్చారని తమిళనాడు వంటి రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి.వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. భాషా విధానం రాజకీయ, సాంస్కృతిక సున్నితత్వాలను తాకుతుండటంతో, ఈ అంశంపై రాష్ట్రాలు, కేంద్రం మధ్య సమన్వయం కీలకంగా మారింది. త్రిభాషా విధానం విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందా లేక భాషా వివాదాలను మరింత రెచ్చగొడుతుందా అనేది చూడాల్సి ఉంది.

# క్లైమాక్స్‌కు విస్తరణ ఎపిసోడ్

హైదరాబాద్, ఏప్రిల్ 2, తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ ఎట్టకేలకు క్లైమాక్స్‌కు చేరుకుంది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గట్టి పట్టుదలతో కనిపిస్తున్నారు. అయితే క్యాబినెట్ విస్తరణ వేళ మంత్రుల పోర్టుఫోలియోల్లో కూడా మార్పులు తప్పవంటూ ఒక చర్చ పొలిటికల్ సర్కిళ్ల చక్కర్లుకొడుతోంది. కొందరు మంత్రులు సైతం తమ శాఖలను మార్చాలంటూ రిక్వెస్ట్ చేస్తున్నారట. మరోవైపు మంత్రుల పనితీరు ఆధారంగా మార్పులు తథ్యమని బలమైన టాక్ గాంధీభవన్‌లో వినిపిస్తోంది. ఐతే ఎవరెవరి శాఖలు మారుతాయనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. సామాజిక సమీకరణలంటూ నేతలు ట్విస్ట్ ఇస్తే.. పోర్టుఫోలియోలో ఛేంజెస్ అంటూ హైకమాండ్ రివర్స్ షాక్ ఇస్తోంది. మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్ ఫోలియోలు కూడా మారుస్తామంటూ అధిష్టానం లీకులు ఇస్తోందనేది గాంధీభవన్‌లో వినిపిస్తోన్న గాసిప్.చాలాకాలంగా పెండింగ్ పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎవరెవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై కన్‌క్లూజన్‌కు వచ్చేసింది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ ఉంటుందని ఇప్పటికే రాజ్‌భవన్‌కు ప్రభుత్వవర్గాలు సమాచారమిచ్చాయట. ఇదిలా ఉంటే మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్‌ఫోలియోలు కూడా మారుస్తారనే ప్రచారం మొదలైంది.. ప్రస్తుతం ఉన్న శాఖలతో పాటు సీఎం దగ్గరున్న శాఖలను కేటాయించే విషయంపై కూడా అధిష్టానం దగ్గర చర్చ జరిగిందట.మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఖాళీగా ఉన్న ఆరు బెర్తుల్లో నాలుగింటిని భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. కొత్తగా నలుగురు మంత్రులు వచ్చి చేరాక .. శాఖల కేటాయింపు చేయాల్సి ఉంటుంది. అయితే పాత మంత్రులు కొందరు తమ శాఖలను మార్చాలని కోరుతుండగా.. మరోవైపు సీఎం సైతం పనితీరు ఆధారంగా శాఖల మార్పులు చేర్పులు చేయాలని చూస్తున్నారట. ఈ విషయాన్ని ఇప్పటికే పార్టీ అధిష్టానానికి చెప్పి గ్రీన్ సిగ్నల్ తీసుకున్నారట ముఖ్యమంత్రి. ఇదే విషయంపై సహచర మంత్రులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భేటీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇండికేషన్ కూడా ఇచ్చారట.శాఖల విషయంలో కొందరు మంత్రులు కాస్త అసంతృప్తిగా ఉన్నారని గాంధీభవన్‌లో వినిపిస్తున్న టాక్. ముఖ్యంగా ఆర్థికశాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన శాఖను మార్చాలని కోరుతున్నారట. ఈ మధ్య కాలంలో ఫైనాన్స్ బిల్లులకు సంబంధించి పొలిటికల్ సర్కిళ్లలో రకరకాల చర్చలకు దారి తీస్తోంది. ఏకంగా అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కమిషన్ల ప్రభుత్వమని.. బిల్లులు క్లియర్ చేయడానికి ఆర్థికశాఖ 20శాతం కమిషన్ తీసుకుంటుందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలాంటి ఆరోపణలు ఎక్కువ అవుతుండటంతో.. ఆర్థికశాఖ నుంచి దూరంగా ఉండాలని భావిస్తున్నారట భట్టి. అందుకే ఈ శాఖ మరెవరికైనా ఇవ్వాలని కోరుతున్నారట.ఇక ఇరిగేషన్‌శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా తన శాఖ మార్చాలని హైకమాండ్‌ను రిక్వెస్ట్ చేస్తున్నారట. అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ సైతం తనకు శాఖ మార్చి విద్యాశాఖను ఇవ్వాలని కోరుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మరోవైపు పొంగులేటి దగ్గర ఉన్న శాఖల్లో కూడా మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం జరుగుతోంది.ఇక ఇద్దరు మహిళా మంత్రులు సైతం తమ శాఖల్ని మార్పులు చేయాలని కోరుతున్నారట. మంత్రి సీతక్క తనకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కావాలని కోరుతున్నారు. ఒక ఎస్టీ మహిళగా తమ వర్గానికి చెందిన శాఖను ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తున్నారు. మరో మహిళా మంత్రి కొండా సురేఖ సైతం తన దగ్గర ఉన్న దేవదాయ, అటవీశాఖ కాకుండా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కావాలని కోరుతున్నారట.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొండా సురేఖకు ఈ శాఖ చేసిన అనుభవం ఉంది. అందుకే ఈ శాఖ కోసం ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక అమాత్య బెర్తులు కన్ఫామ్ అని కాన్ఫిడెంట్‌గా ఉన్న వారు సైతం శాఖల విషయంలో ముఖ్యమంత్రికి తమ ఆలోచనలను చెప్పారట. ఇప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు హోంశాఖ కావాలని బాహాటంగానే చెబుతున్నారు. మరోవైపు శాఖల పనితీరు.. కొందరు మంత్రులపై వస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో.. శాఖల మార్పులు చేర్పులు చేయాలని సీఎం రేవంత్ కూడా గట్టి పట్టుదలతో ఉన్నారట. ఈ పరిస్థితుల నేపథ్యంలో పాత, కొత్త వారికి శాఖల కేటాయింపుల సందర్భంగా మార్పులు, చేర్పులు ఖాయమనే చర్చ జరుగుతోంది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశం తుదిదశకు వచ్చినప్పటికీ ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. క్లైమాక్స్‌లో ఛాన్స్ కొట్టేసేందుకు కొందరు ట్రై చేస్తుంటే.. మంత్రిగా బెర్త్ కన్ఫామ్ అయినవారు శాఖలపై దృష్టి పెట్టారు. మరోవైపు సీనియర్ మంత్రులు కూడా తమ శాఖలు మార్చాలని కోరుతున్నారు. ఎవరి ప్రయత్నాలు ఎలా ఉన్నా కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాలి.

## స్వామి నిత్యానంద బతికే ఉన్నారు:

'కైలాస' దేశం ప్రకటన వివాదాస్పద స్వామిజీ 47 ఏళ్ల నిత్యానంద చనిపోయారనే ప్రచారాన్ని ఆయన స్థాపించిన 'కైలాస' దేశం ఖండించింది. నిత్యానంద బతికే ఉన్నారని, ఆరోగ్యంగానే ఉన్నారని ఓ ప్రకటనలో తెలిపింది. ఆయన ఏప్రిల్ 2న సాయంత్రం 7 గంటలకు (న్యూయార్క్ కాలమానం) ప్రత్యక్ష ప్రసంగం చేస్తారని వెల్లడించింది. కాగా, హిందూ ధర్మ పరిరక్షణకు నిత్యానంద ప్రాణ త్యాగం చేశారని ఆయన మేనల్లుడు సుందరేశ్వరన్ చెప్పినట్టుగా ఏప్రిల్ 1న వార్తలు వచ్చాయి.

## తీవ్రరూపం దాలుస్తున్న హెచ్ సీయూ భూముల వివాదం

హైదరాబాద్, ఏప్రిల్ 2, సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే.. ప్రభుత్వానికి భూముల వేలం వేయక తప్పని పరిస్థితి. ఎప్పటి నుంచో ఈతతంగం జరుగుతుంది. ఇది కొత్తేమీ దకాదు. కాకుంటే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అని విద్యార్థులు ఆందోళనకు దిగడం, దీనికి రాజకీయ రంగు పులుము కోవడంతో ఒకింత ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ హెచ్.ఎం.డీ.ఏ పరిధిలోని భూములను విక్రయించడంతో పాటు వేలం వేయడం ద్వారా వచ్చిన అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వినిపిస్తుంది. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హాఆమీలను అమలు చేయాలంటే అవసరమైన నిధులు అవసరం. హెచ్.సి.యూ భూములను ఇంచు కూడా తీసుకోలేదు కేంద్రం నుంచి నిధులు అందక.... ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో కేంద్రం నుంచి అంత సహకారం అందదన్నది అందరికీ తెలిసిందే. ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే అవకాశాలు లేవు. ఇక ఆదాయాన్ని పెంచుకునేందుకు కూడా ప్రజలపై పన్నుల భారాన్ని పెంచాలన్నా అది ప్రభుత్వానకి చెడ్డపేరు తెస్తుందన్న భావన కాంగ్రెస్ నేతల్లో ఉంది. ఇటు ప్రజలపై ఛార్జీల భారం మోయలేక, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాక పోవడంతో హామీలను అమలు చేయాలన్నా ప్రభుత్వానికి భూముల వేలం తప్పని సరి. అయితే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి పక్కనే ఉన్న భూముల జోలికి పోవడమే ఇప్పుడు ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. కొద్ది రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. వారంతా హెచ్.సి.యూకి చెందిన భూములను ఎలా విక్రయిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందని భూములు కావని, గతంలోనే ప్రభుత్వానికి ఈ భూముల బదలాయింపు జరిగిందని, న్యాయస్థానాల్లో కూడా కేసులు నడిచాయని ప్రభుత్వ గుర్తు చేస్తుంది. గత రెండు రెండో రోజుల నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో జేసీబీలు చదును చేస్తుండటంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. వీరికి బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తోడయ్యారు. దీంతో ఇది ప్రభుత్వానికి తలనొప్పిగా మారి చికాకును కల్గిస్తుంది. అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులుతో సమావేశమయై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై ఆయన సమీక్ష జరిపారు. ప్రజా సంఘాలతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా సమావేశమై వారికి ఈ భూముల బ్యాక్ గ్రౌండ్ ను వివరించే ప్రయత్నం చేశారు. ఇవి ప్రభుత్వానికి చెందిన భూములు కావడంతోనే తాము వేలం వేయడానికి నిర్ణయించామని, కంచె గచ్చిబౌలిలో గతంలో ఈ స్థలం ప్రభుత్వానికి హెచ్.సి.యూ స్వాధీనం చేయడంతో దానికి ప్రత్యామ్నాయంగా భూమిని కూడా కేటాయించినట్లు గుర్తు చేశారు. మొత్తం మీద ఆదాయం పెంచుకోవాలన్న కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నానికి రాజకీయ పార్టీలు గట్టిగానే అడ్డుకుంటున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## ఆర్థిక వనరుగా మారిన ఇప్పపువ్వు

## మన్ కీ బాత్ లో మోడీ ప్రస్తావన

అదిలాబాద్, ఏప్రిల్ 2,ఇప్పపువ్వు.. వేసవి కాలంలో మాత్రమే లభించే ప్రత్యేకమైన పువ్వు. ఈ పువ్వు ఆదివాసీలకు ఆర్థిక వనరుగా మారి జీవనోపాదినిస్తోంది. గత దశాబ్దం క్రితం ఈ ఇప్పపూలతో నాటు సారా తయారుచేసే వారే గిరిజనులు.

ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడంతో గిరిజన మహిళల రక్తహీనతను తగ్గించేందుకు ఇప్ప పువ్వుతో లడ్డూలను తయారు చేసేందుకు ముందుకొచ్చారు ఆదివాసీ గిరిజన మహిళలు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో దేశంలోనే తొలిసారిగా 2020లో పైలట్ ప్రాజెక్టు కింద భీంబాయి సహకార సంఘం పేరిట ఇప్పపువ్వు లడ్డూల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో 1,845, కుమురం భీం అసిఫాబాద్ జిల్లాలో 817 మంది గిరిజన గర్భిణులకు ఈ ఇప్పపువ్వు లడ్డూలను అధికారులు అందించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ స్కూళ్లలో చదువుతున్న గిరిజన విద్యార్థినులకు ఈ లడ్డూలను సరఫరా చేస్తున్నారు. అధికారులు నెలకు దాదాపు 20 క్వింటాళ్ల ఇప్పపువ్వు లడ్డూలను భీంబాయి సంఘం నుంచి కొనుగోలు చేసి విద్యార్థినులకు అందిస్తున్నారుమన్ కీ బాత్‌లో ఈ విషయాన్ని మోదీ ప్రస్తావించడంతో సర్వత్ర ఇప్పపువ్వు లడ్డూ చర్చనీయాంశమైంది. ఆదిలాబాద్ జిల్లా సోదరీమణులు ఇప్పపువ్వుతో కొత్త ప్రయోగం చేశారన్నారు మోడీ. రకరకాల వంటలు చేస్తున్నారని.. వీటిని ప్రజలు చాలా ఇష్టంగా తింటున్నారని? వారి వంటల్లో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయం, కమ్మదనం కనిపిస్తుందని ప్రదాని మోదీ ప్రశంసించారు. ప్రధాని ప్రశంసించడంపై భీంబాయి ఆదివాసీ మహిళా సంఘం అధ్యక్షురాలు కుమ్ర భాగుబాయి, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పరిశ్రమను విస్తరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.ఇప్పపువ్వుతో తయారు చేస్తున్న లడ్డూలను గిరిజన గర్భిణులు, బాలింతలు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి కూడా అందజేస్తున్నారు. ఒక లడ్డూ 20 గ్రాముల బరువుంటుండగా.. కిలో లడ్డూల ధర రూ.300గా నిర్ణయించారు. కిలో లడ్డూ తయారీకి 400 గ్రాముల ఇప్పపువ్వులు, 190 గ్రాముల బెల్లం, 190 గ్రాముల పల్లీలు, 190 గ్రాముల నువ్వులు, 30 గ్రాముల కిస్మిస్, మంచి నూనెను కలిపి తయారు చేస్తారు. లడ్డూల తయారీ కోసం ముందుగా ఇప్పపువ్వును సేకరిస్తారు. సేకరించిన ఇప్పపువ్వును ఆరుబయట ఎండలో ఆరబెడతారు. ఆ తర్వాత వాటిని నూనెలో వేయిస్తారు. వేయించిన నువ్వులు, పల్లీలను దానికి జత చేసి చల్లబడ్డాక బెల్లం కూడా కలుపుతారు. ఈ పదార్థాలతో పాటు కిస్మస్, యాలకులు, మిరియాలపొడి కలిపి ఉండలుగా చుట్టి లడ్డూలు తయారు చేస్తున్నారు.ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ లో ఆదివాసి ఆహారం పేరిట ఆదివాసీ మహిళలు ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. భీంబాయి ఆదివాసీ మహిళ సహకార సంఘం అధ్వర్యంలో ఈ లడ్డూ కేంద్రాన్ని 12 మంది ఆదివాసీ మహిళలు కలిసి నడిపిస్తున్నారు. టీం లీడర్ గా కుమ్ర భాగుబాయి దీన్ని ముందుకూ తీసుకెళు _న్నారు. గత ఐదేళ్ల కిందట అప్పటి జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ ఈ లడ్డూ కేంద్రానికీ సహకారం అందించారు. దీంతో ఆదివాసీ మహిళలు స్వయం ఉపాధిని పొందుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి మహిళలు నెలకొంటున్న రక్త హీనత సమస్యను సైతం దూరం చేస్తున్నారు. ఇప్పపువ్వు ఈ వేసవిలో వస్తుంది. వేసవిలో లభించే ఈ ఇప్పపువ్వులను ఆదివాసి మహిళలు వేకువజామున వెదురుబుట్టలలో సేకరించి ఇంటికి తీసుకొచ్చి ఎండలో ఆరబెట్టి ఈ ఇప్ప పూలతో రక రకాల వంటకాలు తయారు చేసుకొని తింటారు.ఈ ఇప్పపువ్వులను లడ్డు కేంద్రానికి సైతం విక్రయిస్తూ ఆదివాసీ మహిళలు ఉపాధిని సైతం పొందుతున్నారు. ఈ లడ్డులను ఆర్డర్లు ఉన్న చోట బాక్సులలో పెట్టి విక్రయిస్తున్నారు. ఈ లడ్డు తినడానికి ఎంతో కమ్మగా రుచికరంగా ఉంటుంది. ఈ రుచికరమైన ఇప్ప పువ్వు లడ్డులను తింటే మంచి బలం వస్తుంది, ఆరోగ్యానికి ఎంతో బాగుంటుంది. ముఖ్యంగా మహిళలకు ఉన్న రక్త హీనత సమస్య బాగుపడుతుంది. ఈ లడ్డూ తింటే రక్తం వృద్ది చెందుతుంది.

ఆదివాసీ మహిళల స్వయం కృషిని అభినందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పలు సంస్థలు అవార్డులను సైతం అందించారు. 2023లో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆది మహోత్సవ్ నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ కార్యక్రమంలో.. స్కిల్ డెవలప్‌మెంట్.. ఇక్రిశాట్, జిల్లా కలెక్టర్ ఐటిడిఎ పిఓలు అవార్డులను అందజేశారు.ఇదే విషయాన్ని ఉగాది పర్వదినం సందర్భంగా ప్రదాని నరేంద్ర మోదీ ఇప్పపువ్వు లడ్డూపై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం తరఫున జార్ఖండ్ రాష్ట్రానికి వెళ్లి ఇప్పపువ్వు లడ్డు వంటకాల తయారీ గురించి అక్కడి ప్రజలకు అవగాహన కలిగించారు భీంబాయి సంఘం సభ్యులు. ఇప్పపువ్వులతో శరీరానికి ఎంతో మేలని, ఈ లడ్డు తినడం వల్ల కండరాలు బలంగా ఉండడంతో పాటు మోకాళ్ళ నొప్పులు రక్తహీనత మొదలైన వ్యాధులను నియంత్రిస్తుందని రక్తం వృద్ధి చెందుతుందని ఇక్రిశాట్ పరిశోధనలోను వెల్లడైందని తెలిపారు.ఆదివాసీ మహిళల కృషిని, వారు తయారుచేసిన పోషకమైన లడ్డూలను ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. ఇది వారి స్వయం ఉపాధికి ఉదాహరణ మాత్రమే కాదు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆదిలాబాద్‌కు చెందిన ఈ గిరిజన మహిళల విజయగాథ స్థానిక వనరులను ఉపయోగించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను ఎలా సృష్టించవచ్చో, సమాజంలో సానుకూల మార్పును ఎలా తీసుకురావచ్చో చూపిస్తుందని ప్రధాని మోదీ కొనియాడారు.

## విష్ ఇంగ్లీష్ రాత పరీక్షలో విద్యార్థుల కు ప్రశంస పత్రాలు

## జె కె ఎల్ ఎస్ పాఠశాలలో విష్ ఇంగ్లీష్ వేడుకలు

కౌతాళం విష్ ఇంగ్లిష్ లో బాగా వ్రాసిన విద్యార్థి ని విద్యార్థుల కు సర్పంచ్ పాల్ దినకర్. మరియు నాయకులు చేతులు మీదుగా ప్రశంస పత్రాలు అందించారు.బుధవారం గ్రామంలోని స్థానిక జే కే ఎల్ ఎస్ ఇంగ్లీష్ మీడియం యుపి స్కూల్ పాఠశాలలో విష్ ఇంగ్లీష్ రాత పరీక్ష ధ్రువపత్రాలను పాఠశాల కరస్పాండెంట్ యు లింగన్న పాఠశాల సిబ్బంది విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది వారి సమక్షంలోనే విద్యార్థులు వ్రాత పరీక్షలు చేసిన తప్పులను చూపించడం జరిగింది. విద్యార్థుల చేతి వ్రాతలో మార్పు కోసం విష్ ఇంగ్లీష్ పరీక్షలను నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ చెప్పారు.

## బాచిమంచి కళావాహిని స్వర రాగ మంజరి ప్రారంభం

పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా మండల కేంద్రమైన పిడుగురాళ్లలోని కళ్ళం టౌన్‌షిప్ శ్రీనిలయం సెల్లార్‌లో ఉగాది పండుగను పురస్కరించుకొని బాచిమంచి కళావాహిని స్వర రాగ మంజరి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపకులు బాచిమంచి శ్రీనివాస్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికి పలువురు పెద్దలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. కళ్ళం టౌన్‌షిప్ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆకట్టుకునేలా మార్చారు. ఉగాది పంచాంగ శ్రవణంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అనేక రకాల పాటలు ఆలపించారు. గాయనీ గాయకులు తమ సంగీత ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో బాచిమంచి శ్రీనివాస్ కుమార్, రాజశేఖర్, సురేఖ, ఏడుకొండలు, సాంబయ్య సహా పలువురు ఔత్సాహిక కళాకారులు పాల్గొన్నారు. సాము లపాటి హనుమంత రావు వ్యాఖ్యానం అందించి కార్యక్రమానికి మరింత రక్తి కట్టించారు. ఈ సందర్భంగా బాచిమంచి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ, నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ ఒత్తిడికి లోనవుతుంటారు. అలాంటి సమయంలో నెలకి ఒకసారి సంగీత మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తే మనసుకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది అని, ఇది మా తొలి కార్యక్రమం, దీన్ని విజయవంతం చేసిన అపార్ట్మెంట్ వాసులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, భవిష్యత్తులో నిర్వహించబోయే ప్రతి కార్యక్రమానికి అందరి సహకారం ఇలానే కొనసాగాలని కోరారు.

## బ్రహ్మోత్సవాలకు సిద్ధమౌతున్న భద్రాచలం

ఖమ్మం, ఏప్రిల్ 2, దక్షిణ అయోధ్య భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణ బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేస్తున్నారు ఆలయ అధికారులు. రామయ్య కల్యాణం ఊరూవాడా నిర్వహించినా కానీ భద్రాచలంలో జరిగే వేడుక ప్రత్యేకతే వేరు. 16వ శతాబ్దంలో పోకల దమ్మక్క అనే భక్తురాలు ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో తాటాకు పందిరి వేసి స్వామివారికి పూజలు చేసింది. ఆ ప్రాంతంలోనే కంచర్ల గోపన్న 1674లో ఆలయాన్ని నిర్మించారు.

స్వామివారి దర్శన వేళలు

ఏ తెల్లవారుజామున 4.30 గంటలకు సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలుపుతారు...ఈ సేవలో పాల్గొనాలి అనుకుంటే రూ.200 టికెట్

ఏ ఉదయం 5.30 నుంచి 7.00 గంటల వరకు బాలభోగం నివేదిస్తారు

ఏ ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు సహస్ర నామార్చన – ఈ సేవకు దంపతులకు ప్రవేశం ఉంటుంది. టికెట్ రూ. 200

ఏ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 వరకు ఆలయ తలుపులు మూసి ఉంచుతారు

ఏ మధ్నాహ్నం 3 నుంచి రాత్రి 9.30 వరకు భక్తులకు దర్శనాలు కల్పిస్తారు

ఏ రాత్రి 7 గంటలకు దర్బారు సేవ జరుగుతుంది.. ఈ సేవను చూసేందుకు రూ.100 టికెట్ పై ప్రత్యేక దర్శనం ఉంటుంది

ఏ టికెట్లు లేనివారుంటే పడమర మెట్లవైపు నుంచి రాజగోపురం గుండా మూలవిరాట్టును దర్శించుకోవచ్చు. స్థానికులకు మంగళ, బుధ, గురువారాల్లో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు తమ గుర్తింపు కార్డుతో 100 రూపాయల టికెట్ మార్గంలో ఉచిత దర్శనం చేసుకోవచ్చు.

ఏ పర్ణశాల సందర్శించే భక్తులకు 60 ఏళ్లు దాటిన వృద్ధులతో పాటూ చంటి పిల్లల తల్లులకు, దివ్యాంగులు ప్రత్యేక దర్శనం కల్పిస్తారు. భద్రాచలం నుంచి ఎుఊఖీఅ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో చేరుకోవచ్చు.

ఏ ప్రముఖుల ప్రొటోకాల్ దర్శనాల కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించే పూజల వివరాలన్నీ మొత్తం ఆన్‌లైన్‌లో (ఫ్టబిబిజూబ:ఎప్త్రజీటతీజీటతీతిబివఎజూశ్రీవ.బివశ్రీజీనిణజీనిజీ.ఇనీల.తిని) అందుబాటులో ఉంచారు. సేవా టికెట్లు ఆన్ లైన్లో తీసుకోవచ్చు.

ఏ రూ.100 టికెట్‌పై ఉదయం 7 గంటలకు (ఆదివారం మినహా) భద్రుడి మండపంలో నిర్వహించే అభిషేకంలో పాల్గొనవచ్చు. ప్రతి ఆదివారం ఉదయం 7 నుంచి 8 వరకు మూలవరుల అభిషేకంలో రూ.1,500 టికెట్‌పై పాల్గొనవచ్చు.

ఏ ప్రతి మంగళవారం ఉదయం 8.30కి ఆంజనేయుడికిస్వామి అభిషేకంలో, ప్రతి శుక్రవారం ఉదయం 8.30 గంటలకి లక్ష్మీతాయారు అమ్మవారికి నిర్వహించే అభిషేకంలో, శనివారం శ్రీయోగానంద లక్ష్మీ నరసింహ స్వామి అభిషేకంలో ఒక్కోదానికి రూ.100 టికెట్‌పై పాల్గొనవచ్చు.

శాశ్వత సేవలు

15,000 చెల్లించి ఏడాదిలో సీతారాముల కల్యాణంలో పాల్గొనవచ్చు ( శ్రీరామనవమి మినహా)

3 లక్షలు చెల్లించి వస్త్రాలంకరణ సేవలో పాల్గొనవచ్చు

15 వేలు చెల్లించి ఏడాదిలో ఓసారి పుష్యమి నక్షత్రం రోజున శాశ్వత పట్టాభిషేకం చేయించవచ్చు

1,116 చెల్లించి అన్నదానం, 5,116 చెల్లించి భక్తులకు ప్రసాద వితరణ చేయించవచ్చు

భద్రాచలం వెళ్లే భక్తులకు వసతి సౌకర్యాల విషయానికొస్తే..రామాలయానికి 200 రూములు – నాన్ ఏసీ రూమ్స్ కి రోజుకి 448 నుంచి 896 ... ఏసీ రూమ్స్ కి రూ.1,456, కాటేజీకి రూ.2,240 ఉంది. వీటిని ఆన్‌లైన్‌లో కానీ నేరుగా కానీ బుక్ చేసుకోవచ్చు

## జగన్ చేసిన తప్పే రేవంత్ చేస్తున్నారా...

హైదరాబాద్, ఏప్రిల్ 2, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎనుముల రేవంత్ రెడ్డి.. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలే. ఒకరు ఆంధ్రప్రదేశ్ సీఎంగా పని చేయగా.. మరొకరు ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి. ఇద్దరూ తమ ఇమేజ్‌తో తమ తమ పార్టీలను అధికారంలోకి తెచ్చినవారే. అయితే ఇద్దరూ భిన్న ధ్రువాల్లాంటి వారు. తాను సీఎం అయ్యాక జగన్ కనీసం ఫోన్ చేసి విష్ చేయలేదని ఆ మధ్య రేవంత్ స్వయంగా చెప్పారు. రేవంత్ గతంలో టీడీపీలో పని చేయడం.. చంద్రబాబు శిష్యుడనే ముద్ర.. తెలుగుదేశం అనుకూల మీడియా సపోర్ట్ ఉండటంతోపాటు.. జగన్, కేసీఆర్ మధ్య మంచి సంబంధాలు ఉండటమే దీనికి కారణం కావచ్చు.ఇక ఇద్దరి మధ్య సారూప్యతల విషయానికి వస్తే.. ఇద్దరూ జగమొండిగా పేరు తెచ్చుకున్నవాళ్లే. ఎన్ని ఆటంకాలు వచ్చిన తమకు నచ్చిన పని చేసుకుంటూ ముందుకెళ్లే స్వభావం ఉన్న నేతలే వీరిద్దరూ. అదే వీరి బలం, అదే వీరి బలహీనత కూడా.తాజాగా కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తెలంగాణ వ్యాప్తంగా దుమారం రేపుతున్న వేళ.. రేవంత్ రెడ్డి చేస్తున్న పని జగన్‌ను గుర్తుకు తెచ్చింది. జగన్ అధికారంలో ఉన్నప్పుడు.. మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకొచ్చి.. విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ప్రకటించిన సంగతి తెలిసిందే కదా. మరోసారి అధికారంలోకి వస్తే విశాఖ నుంచే పాలన వ్యవహారాలు చక్కబెట్టాలని జగన్ భావించారని.. అందుకే రుషికొండపై ప్యాలెసులు నిర్మించారని చెబుతుంటారు.ఈ ప్యాలెస్‌ల నిర్మాణం కోసం సముద్రపు ఒడ్డున పచ్చల హారంలా ఉండే రుషికొండకు గుండుకొట్టినట్టుగా చేశారంటూ గతంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయి. రుషికొండ ప్యాలెస్ వ్యవహారం ఎన్నికల ప్రచారంలో టీడీపీకి, కూటమికి ఓ అస్త్రంలా పనికొచ్చింది. ఈ వ్యవహారం వైసీపీని ఇరుకునపెట్టింది. విశాఖపట్నంతోపాటు ఉత్తరాంధ్రలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది.ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలోనూ రేవంత్ రెడ్డి సర్కారు పట్ల జనంలో వ్యతిరేకత కనిపిస్తోంది. న్యూట్రల్‌గా ఉండేవారు సైతం సోషల్ మీడియాలో ఈ విషయమై గళం విప్పుతున్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీ సంగతి చెప్పక్కర్లేదు. కంచ గచ్చిబౌలి ప్రభుత్వ భూమే కావచ్చు.. దానికి హెచ్‌సీయూకి సంబంధం లేని మాట నిజమే కావచ్చు. కానీ ఆ 400 ఎకరాల భూమి కాలక్రమంలో ఓ చిట్టడివిలా మారింది. ఈ చిట్టడివిలో రకరకాల చెట్లు, పక్షులు, వన్యప్రాణులు ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అక్కడ నీటి వనరులు కూడా ఉన్నట్లు వీడియోలను బట్టి తెలుస్తోంది. జేసీబీలు చదును చేస్తున్నప్పుడు నెమళ్లు రోదిస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి.

## నీటి కొరత షూరూ...

హైదరబాద్, ఏప్రిల్ 2, హైదరాబాద్ నగరంలో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. నగర అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పటికీ.. దీని ప్రభావం భూగర్భ జలాలపై తీవ్రంగా పడింది. ఇటీవల జలమండలి జరిపిన ఒక సర్వేలో హైదరాబాద్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు తీవ్రమైన స్థాయిలో పడిపోవడం గుర్తించబడింది.

ఔటర్ రింగ్ రోడ్డు వరకూ 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్వహించిన సర్వేలో.. కేవలం 27 చదరపు కిలోమీటర్లలోనే జలమండలి సూచించిన స్థాయిలో జలాలు ఉన్నాయని.. మిగతా 921 చదరపు కిలోమీటర్లలో ఈ జలాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నట్లు నిర్ధారించారుపరిణామం.. నగరంలోని అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాలైన హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపింది. జలమండలి చేసిన సర్వేలు ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు దాదాపు లేనట్టుగా సూచిస్తున్నాయి. ప్రత్యేకంగా.. ఎఐఇం చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాలలో వర్షపు నీరు ఎక్కడా భూమిలోకి రాకుండా సిమెంట్ పల్లాలు, ఇతర నిర్మాణాలు అడ్డుకుపోతున్నాయని గుర్తించారు.గత ఏడాది కంటే వర్షపాతం ఎక్కువ అయినప్పటికీ.. అందులోని నీరు ఎక్కువగా గ్రౌండ్‌వాటర్‌కు చేరకుండానే.. మూసీ నదిలోకి లేదా డ్రైనేజీ ద్వారా వెళ్లిపోతున్నట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితుల వల్ల.. నగరంలోని ప్రజలు 11,000 ట్యాంకర్లను ప్రతిరోజూ తమ అవసరాల కొరకు బుక్ చేస్తున్నారు. 2024లో.. నగరంలో 586 వాటర్ ట్యాంకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు 678 వాటర్ ట్యాంకర్లు వినియోగంలో ఉన్నాయి.ఈ పరిస్థితికి పరిష్కారం చూపడానికి జలమండలి 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసింది. కానీ ఈ డిమాండ్ పెరిగిపోవడంతో.. జలమండలి మరో 17 కొత్త స్టేషన్లను ప్రారంభించడానికి సిద్ధమైంది. హైదరాబాద్‌లోని అగ్రనగరాలు.. హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, నిజాంపేట్, మాదాపూర్, ప్రగతి నగర్, మణికొండ, ఎస్సార్ నగర్ ప్రాంతాలు ఇప్పటికే అత్యధికంగా వాటర్ ట్యాంకర్ల డిమాండ్‌ను ఎదుర్కొంటున్నాయి. పలు అపార్ట్మెంట్లలో బోర్లు పని చేయక.. వాటర్ ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితి.. పర్యావరణ రక్షణకు సంబంధించిన ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. జల వనరులను సురక్షితంగా కాపాడుకోవడం.. వాటి వినియోగాన్ని సక్రమంగా నిర్వహించడం.. తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను నివారించడానికి ప్రజలు , అధికారులు కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## డెడ్ స్టోరేజీకి చేరిన మూసి నది

నల్గొండ, ఏప్రిల్ 2, ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత అతిపెద్ద సాగు, తాగునీటి వనరుగా ఉన్న మూసీ రిజర్వాయర్ లో నీరు అడుగంటింది. జిల్లాలో వర్షాలు సరిగ్గా పడకపోవడం, వేసవిలో ఎండలు తీవ్రం కావడం, ఆయకట్టులో రెండు సీజన్లలో పంట సాగుకు నీటిని విడుదల చేయడంతో మూసీ రిజర్వాయర్లో రోజురోజుకూ నీటిమట్టం తగ్గుతోంది. 645 అడుగుల గరిష్ట నీటిమట్టం గల మూసీ రిజర్వాయర్ ప్రస్తుతం 622 అడుగులకు పడిపోయింది. ఆయకట్టులో యాసంగి వరి పంటలు కోతకు రావడంతో ఇటీవల కాల్వలకు నీటి విడుదల నిలిపివేశారు. మూసీ ప్రాజెక్టుకు లీకేజీల సమస్య వేధిస్తుంది. పూడిక తీయకపోవడంతో క్రమంగా నీటి నిల్వ సామర్థ్యం 4 టీఎంసీల నుంచి ఒక్క టీఎంసీకి పడిపోయింది. మరోవైపు ఉన్న నీటి నిల్వలో ఆవిరి, సీపేజీ, లీకేజీ రూపంలో ప్రతిరోజూ 30 క్యూసెక్కుల నీరు వృథా అవుతోంది. ఆయకట్టులో ప్రస్తుత యాసంగి సీజన్ కు సంబంధించి వరి పంట కోతకు రావడంతో ఒకట్రెండు రోజుల్లో కాల్వలకు నీటి విడుదలను నిలిపివేయనున్నారు. 4.46 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల మూసీ రిజర్వాయర్లో ప్రస్తుతం 0.75 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ప్రస్తుతం ప్రాజెక్ట్ లో 622 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా మరో ఎనిమిది అడుగుల నీరు తగ్గితే నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరుకుంటుంది. 615(0.5 టీఎంసీలు) అడుగులకు నీటిమట్టం చేరితే ఒండ్రుతో కూడిన నీరు మాత్రమే రిజర్వాయర్లో ఉంటుంది. కనీసం పశువులు తాగేందుకు కూడా వీలుండదు. మరో రెండు నెలలు గడిస్తే గాని వర్షాలు కురిసి రిజర్వాయర్లో లోకి నీరు వచ్చే అవకాశం లేదు. అప్పటివరకు ప్రాజెక్టులో నీరు పూర్తిగా అడుగంటే ప్రమాదముందని అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత యాసంగి సీజన్ వరి పంట చేతికొచ్చే వరకు నీరందిస్తారోలేదోనని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ద్వారా ఆయకట్టులో పరిధిలోని నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 42 గ్రామాల్లో 33 వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుంది. గతేడాది జూన్లో మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడం వల్ల వానాకాలం, యాసంగి సీజన్లో రెండు పంటలకు నీటిని విడుదల చేశారు. గత డిసెంబర్ 20 నుంచి యాసంగి పంట సాగుకు మూసీ కుడి, ఎడమ కాల్వలకు అధికారులు మొదటి విడత నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం రెండు కాల్వలకు చివరిదైన నాలుగో విడత నీటి విడుదల కొనసాగుతోంది. కుడి కాల్వకు 201 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 147 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# టీటీడీ సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలి

**తిరుమలలో సేవలు బాగుంటే ప్రభుత్వానికీ మంచి పేరు వస్తుంది**

**అభివృద్ధి పనుల పేరుతో డబ్బులు ఇష్టారీతిన ఖర్చు పెట్టొద్దు**

**టీటీడీలో మనం ధర్మకర్తలం, నిమిత్తమాత్రులంవచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా టీటీడీని తీర్చిదిద్దాలి**

**అనుభవజ్ఞుల పేరుతో అవసరం లేకపోయినా పాతవారిని ఇంకా కొనసాగించ వద్దుత్వరలో ఏఙూ, అఘూ, ూఎఃఅ చైర్మన్, ఃఎఖీఖీఆ డైరెక్టర్ల నియామకం**

**ప్రక్షాళన వందశాతం జరగాల్సిందే...ఏ స్థాయిలోనూ మినహాయింపులు లేవుఅ**

**లిపిరిలో భక్తుల కోసం బేస్‌క్యాంప్ నిర్మాణం...60 అనుబంధ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ప్రతిసేవపై భక్తుల ఫీడ్‌బ్యాక్...త్వరలో వాట్సాప్ సేవలు**

అమరావతి, ఏప్రిల్ 2 :- తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు అందించే సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలని, భక్తుల మనోభావాలకు, ఆలయ పవిత్రతకు పెద్దపీట వేసేలా ప్రతి కార్యక్రమం, నిర్ణయం ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమగ్రంగా సమీక్ష చేశారు. భక్తులకు అందించే సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై సీఎం సమీక్షించారు. దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా సమావేశంలో చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు చేపట్టిన చర్యలు, వాటి ఫలితాలపై అధికారులు నివేదించారు. 9 నెలల కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై అధికారులు వివరించారు. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు. అవసరమైన పనులే చేయండి.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ "తిరుమల దేవాలయంలో సేవలు బాగుంటే ప్రభుత్వానికీ మంచి పేరు వస్తుంది. గత ప్రభుత్వానికి నేటికీ ఇప్పటికే మార్పు కనిపించింది. అయితే ఆ మార్పు 100 శాతం ఉండాలి. అప్పుడే భక్తుల, ప్రజల అంచనాలను మనం అందుకోగలం. పెరుగుతున్న రద్దీ నేపథ్యంలో వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా టీటీడీని తీర్చిదిద్దాలి. ఏ పనులు అవసరమో ఆ పనులు మాత్రమే చేయాలి. శ్రీవారి డబ్బులు ఇష్టారీతిన ఖర్చు పెట్టవద్దు...మనం దేవాలయానికి ధర్మకర్తలం, నిమిత్తమాత్రులం మాత్రమే. శ్రీవారికి భక్తులు ఇచ్చే కానుకల సొమ్మును ఇష్టారీతిన ఖర్చుపెట్టే అధికారం ఎవరికీ లేదు. ఏడుకొండల వాడి సొమ్ము ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదు. వందల కోట్ల నిధులను అనేక కార్యక్రమలకు టీటీడీ ఖర్చు చేస్తోంది..దీనిపై ఇంటర్నల్ ఆడిటింగ్ తో పాటు....కాగ్ ద్వారా ఆడిట్ జరిపితే మంచిది. భక్తులు ఇచ్చే వితరణ, విరాళాలు ప్రతి రూపాయి సక్రమంగా ఖర్చు అవ్వాల్సిన అవసరం ఉంది. జవాబు దారీతనం ఉండాలి" అని సిఎం స్పష్టం చేశారు. "టీటీడీలో సమూల ప్రక్షాళన జరపుతాను అని నేను ఎన్నికల ముందు చెప్పాను. చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చిన తరువాత అనేక మార్పులు జరిగాయి. అయితే ఈ మార్పులు 100 శాతం ఉండాలి. ఎక్కడా పాతవాసనలు, పాత వ్యక్తులు కొనసాగకూడదు. అనుభవజ్ఞుల పేరుతో పాతవారిని ఇంకా కొనసాగించ వద్దు. ప్రక్షాళన అనేది 100 శాతం జరగాల్సిందే...దీనిలో మినహాయింపులు లేవు" అని సిఎం అధికారులకు సూచించారు.

## అలిపిరిలో బేస్ క్యాంప్

సమీక్ష సందర్భంగా టీటీడీ బోర్డు తీసుకున్న పలు నిర్ణయాలను, పలు ప్రతిపాదనలను అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 25 వేల మందికి సౌకర్యవంతంగా ఉండేలా ఈ బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా 60 అనుబంధ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్న విషయాన్ని, రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిని వివరించారు. శ్రీవారి సేవకుల విషయంలో కొత్తవారు 90 శాతం మంది ఉంటున్నారని అధికారులు చెప్పగా..సగం మంది పాతవారిని నియమించుకోవడం ద్వారా నాణ్యమైన సేవలు అందించవచ్చని తెలిపారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి రోజుకు 25 వేల మంది వరకూ భక్తులు వస్తారని అధికారులు తెలపగా..దీనికి మరింత అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. బర్డ్ ఆసుపత్రికి డైరెక్టర్ నియామకం, జేఈవో, సివిఎస్‌వో, ఎస్వీబీసీ చైర్మన్ నియామకాలను త్వరలో చేపడతామని సీఎం చెప్పారు. టీటీడీ నుంచి 15 రకాల సేవలు వాట్సాప్‌లో అందిస్తామని అధికారులు చెప్పగా...వెంటనే వాట్సాప్ సేవలు ప్రారంభం కావాలని సీఎం సూచించారు. ప్రతి సేవకు ఆధార్, సెల్ ఫోన్ నెంబర్‌ను లింక్ చేయడం ద్వారా ఎక్కడా అక్రమాలు జరగకుండా ఉండటానికి అవకాశం ఉంటుందని సీఎం చెప్పారు. మరోవైపు పారిశుధ్య నిర్వహణపైనా దృష్టి పెట్టాలని సిఎం అన్నారు. తిరుమలలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. టీటీడీ పరిధి మొత్తం 2,675 హెక్టర్లలో విస్తరించి ఉండగా....ఇందులో ప్రస్తుతం 68.14 శాతం పచ్చదనం ఉంది. దీనిని 80 శాతానికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. టీటీడీ సేవలపై సంతృప్తి రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సందర్భాల్లో తిరుమలలో టీటీడీ అందించిన సేవలపై ఫీడ్‌బ్యాక్ సర్వేలో భక్తుల నుంచి అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రథసప్తమి రోజున భక్తుల రద్దీ క్రమబద్దీకరణ, అన్నప్రసాదం, పరిశుభ్రత, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అన్ని అంశాలపై 76 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్టు వెల్లడించారు. కేవలం 1 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజు 74 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్టు వెల్లడించారు. కేవలం 3 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు. మార్చి 9 నుంచి 14 వరకు సాధారణ రోజుల్లో తిరుమల వచ్చిన భక్తుల నుంచి ఐవీఆర్ఎస్ విధానంలో చేసిన సర్వేలోనూ అత్యధిక స్థాయి సంతృప్తి వ్యక్తమైంది. క్యూలైన్ నిర్వహణ, సౌకర్యాలపై 65 శాతం మంది బాగుంది అని చెప్పగా, 28శాతం పర్వాలేదని, 7 శాతం మంది బాగోలేదని సమాధానం ఇచ్చారు. అలాగే వసతి, శుభ్రత బాగుందని 74 శాతం, పర్వాలేదని 19 శాతం, బాగోలేదని 7 శాతం మంది చెప్పారు. లడ్డు రుచి-నాణ్యత బావుందని 77 శాతం, పర్వాలేదని 17 శాతం, బాగోలేదని 6 శాతం మంది చెప్పారు. ఇంకా అన్నదానం, కల్యాణకట్ట, టీటీడీ ఉద్యోగుల ప్రవర్తన, లగేజ్ కలెక్షన్-డెలివరీ వంటి అంశాలపైనా ఇదే స్థాయిలో అభిప్రాయాలు వెల్లడించారు. మొత్తంగా ఐవీఆర్ఎస్ సర్వేలో 61 శాతం మంది భక్తులు టీటీడీ సేవలు బావున్నాయని మెచ్చుకున్నారు. 27 శాతం పర్వాలేదన్నారు. 12 శాతం మంది భక్తులు బాగోలేదన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాల అభివృద్ధి :అమరావతి రాజధానిలోని వెంకటపాలెంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయనున్నారు. చుట్టూ ప్రాకారం నిర్మాణంతో పాటు ఒక రాజగోపురం, మూడు గోపురాలు నిర్మించనున్నారు. దీనికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలుస్తారు. అలాగే ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని విస్తరణ పనులతో పాటు సుందరంగా తీర్చిదిద్దనున్నారు. కరీంనగర్, కొడంగల్, నవీ ముంబై, బాంద్రా, ఉలుందుర్పేట, కొయంబత్తూరులో చేపట్టిన శ్రీవారి ఆలయాల నిర్మాణం-అభివృద్ధి కార్యక్రమాలపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, జే ఈ వో వీరబ్రహ్మం ,చీఫ్ విజిలెన్స్ అధికారి, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలకు ఏపీని వేదిక చేస్తాం

**వచ్చే 5 ఏళ్లలో 20 వేల స్టార్టప్‌ల స్థాపనే లక్ష్యం**

**రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో భాగస్వాములుకండి - 'ఇంటికో ఎంట్రప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేయండి**

**పారిశ్రామికవేత్తలు, మేధావులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు**

అమరావతి, ఏప్రిల్ 2 : రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. నాటి సంస్కరణలతో సత్ఫలితాలు : భారతీయులు దేశవిదేశాల్లో ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ హబ్ చేసినట్టుగానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు.

# పంచ ప్రాధాన్యాలతో ప్రజల జీవన ప్రమాణాల మెరుగు

రాయచోటి, ఏప్రిల్02 అన్నమయ్య జిల్లాలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదలకు.రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా పంచ ప్రాధాన్యాల లక్ష్యాన్ని నిర్దేశించిందని.ఈ మేరకు వివిధ అభివృద్ధి పథకాలను చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.బుధ వారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా నిర్దేశించిన పంచ ప్రాధాన్యాలలో భాగంగాపశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టుట, లక్ష్యం మేరకు ఫారం పాండుల నిర్మాణం, పంట కాలువల పూడిక తీత, సాగునీటి చెరువులలో పూడిక తీత, ఉపాధి కూలీలకు సగటు వేతనం రోజుకు కనీసం 290 రూపాయలు ఉండేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు 2025- 26లో మొదటి త్రైమాసికానికి రూ.266 కోట్ల లక్ష్యంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామన్నారు. ఇందులో భాగంగా రూ.85.52 కోట్ల అంచనాతో 11వేల ఫారం పాండ్ల నిర్మాణం, రూ.21.71 కోట్ల అంచనాతో పంట కాలువలలో పూడికతీత, రూ.3.47 కోట్ల అంచనాతో 1034 పశువుల నీటి తొట్టెల నిర్మాణం, రూ.5.56 కోట్ల ఖర్చుతో సాగునీటి చెరువులలో పూడిక తీయుట, అలాగే రూ.150.43 కోట్ల అంచనాతో వేతన జీవులకు 49 లక్షల పని దినాలు కల్పించడమే లక్ష్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రజలకు ఆదాయం చేకూర్చే అతి పెద్ద రంగం లైవ్ స్టాక్ గా గుర్తించడం జరిగింది. దీన్ని మరింత ప్రోత్సహించేందుకు మరియు పశువుల మేత సమస్య ఉత్పన్నం కాకుండా ఉండేందుకు ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో ఈ ఏడాది పదివేల ఎకరాలలో జిల్లాలో పశుగ్రాసం పెంచేందుకు ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నిర్దేశించారు. ఒక్కొక్క నియోజకవర్గంలో దాదాపు 1500 ఎకరాలు, ప్రతి మండలంలో దాదాపు 500ఎకరాలలో పశుగ్రాసం పెంచేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం.

ఈ మేరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో పంచాయతీరాజ్ శాఖల భాగస్వామ్యంలో వార్షిక లక్ష్యాలను కూడా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు వార్షికంగా రూ.100 కోట్ల అంచనాతో సిసి రోడ్లు, 3వేల మినీ గోకులాలు ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ నిధులు అనుసంధానంతో రూ.243.74 కోట్ల ఖర్చుతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నాం. ఇందులో 10 కోట్ల రూపాయల ఖర్చుతో 1272 ఫాం పాండ్లను పూర్తి చేశాం. 15 కోట్ల రూపాయలతో 1125 పశువుల మినీ గోకులం షెడ్లను పూర్తి చేసుకుని ప్రగతిలో రాష్ట్రంలో మూడవ స్థానం సాధించాం. అలాగే రూ73 కోట్లతో 322.78 కిమీ సప్లై చానల్స్ పనులు పూర్తి చేశారు. జిల్లాలో 2027 మంది రైతులకు సంబంధించి 3600 ఎకరాలలో రూ.42 కోట్లతో ఉపాధి హామీ క్రింద ఉద్యాన పంటల పనులు చేసాం. రూ. 74 లక్షల ఖర్చు 75 కిలోమీటర్ల మేర అవెన్యూ ప్లాంటేషన్, 26 ఎకరాలలో బ్లాక్ ప్లాంటేషన్, 15 ఎకరాలలో ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ చేయడం జరిగింది. అలాగే రూ. 4.37 కోట్లు ఖర్చు చేసి 1232 మంది రైతులకు సంబంధించి 1068 ఎకరాలలో పశుగ్రాసం సాగు చేయడం జరిగింది. అదేవిధంగా రూ. 35 కోట్లతో 1598 చెరువులలో పూడికతీత పనులు, రూ.68 కోట్లు అంచనాతో 174 కిమీల సిసి రోడ్లు నిర్మించడం లక్ష్యం కాగా... ఇప్పటికే 150కిమీల సిసి రోడ్లు నిర్మించుకున్నామని వివరించారు. అటవీ పరిధిలోని రహదారులకు అనుమతులు వచ్చిన వెంటనే అవి కూడా పూర్తి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసి జీవనోపాదులను వృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా 2024-25లో (గత ఏడాది) రూ.308.47 కోట్లు ఉపాధి హామీ నిధులను ఖర్చు చేయడం జరిగింది. ఇందులో 88 లక్షల పని దినాలు ఉపాధి కల్పించి వేతనాల కింద దాదాపు రూ.230 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ రూ.78.47 కోట్లు చెల్లించి 95 శాతం ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే 1.53 లక్షల కుటుంబాలకు, 2.31 లక్షల వేతన జీవులకు ఉపాధి పనులు కల్పించామని, రోజుకు సగటు వేతనం రూ.261 చెల్లించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నీటి ఎద్దడి నివారించడానికి రూ.7.95 కోట్లతో కంటిన్యూజెన్సీ ప్రణాళికను ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం 116 గ్రామాలలో నీటి సరఫరా జరుగుతోందన్నారు, వేసవి దృష్ట్యా రాబోయే కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి నివారించడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో దాదాపు నాలుగు నుంచి ఐదువేల పంపుసెట్లు ఉండగా, ఇందులో దాదాపు 1500 పంపు సెట్లకు మరమ్మత్తులు చేయించామని, డిఎంఎఫ్ పథకం ద్వారా బోర్ వెల్స్ చేపట్టడం జరుగుతుందని, అలాగే సిపిడబ్ల్యు స్కీం సక్రమంగా పనిచేసేలా ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 19 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని, అయితే రబీ సీజన్ లో నమోదైన వర్షపాతం ఆధారంగా నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ప్రస్తుతం కరువు మండలాలను ప్రకటించలేదని పాత్రికేయులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఏడిబి పథకం కింద జిల్లాలో 380 కిలోమీటర్ల మేర ప్రాధాన్యత రోడ్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణలు జరిగినట్లు దృష్టికి వస్తే తప్పనిసరిగా తగిన చర్యలు తీసుకుంటామని, పీలేరులో 600 ఎకరాలు సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. వేసవిలో మామిడి పూత రాలిపోవడం, నకిలీ విత్తనాలు అంశంలో ఆయా సంబంధిత శాఖల ద్వారా నివారణ చర్యలు తీసుకుంటామని, అనుమతిలో లేని నీటి ప్లాంట్ల పై ఆర్డబ్ల్యూఎస్ మరియు మున్సిపల్ కమిషనర్ల ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి వెంకటరత్నం, పంచాయతీరాజ్ ఎస్ఈ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఇతర రెవెన్యూ ఉన్నతాధికారులతో కలిసి రాజంపేట డివిజన్లో పర్యటించారు.రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని, ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.బుధవారం రాజంపేట బోయనపల్లిలోని అన్నమాచార్య యూనివర్సిటి ఆడిటోరియంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి ఆధ్వర్యంలో... రాజంపేట డివిజన్ పరిధిలోని తహాశీల్దార్లు, డీటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలతో రెవెన్యూ అంశాలు, వివిధ చట్టాలపై డివిజన్ స్థాయి 2వ రెవెన్యూ అధికారుల ఒకరోజు శిక్షణా కార్యక్రమం(వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ పిర్యాదులు, రీ సర్వే ప్రగతి, మంజూరైన పొసెషన్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పురోగతి, హౌస్ సైట్స్ రీవెరిఫికేషన్ పురోగతి, పెండింగ్ లో ఉన్న భూమి అన్యాక్రాంతం, భూ సేకరణ, కోర్టు కేసులు, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై ఆక్రమణల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్ భూములు కేటాయింపు తదితర రెవెన్యూ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో అవగాహన కల్పించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలలో తీసుకోవాల్సిన చర్యలపై సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలు వెలిబుచ్చిన సందేహాలకు అనుమాన నివృత్తి చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూరెవిన్యూ అధికారులు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు.

# ప్రకాశం జిల్లా దివాకరపల్లి వద్ద రిలయన్స్ సీబీజీ ప్లాంట్ కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన

**రిలయన్స్ ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్**

**రాష్ట్రంలో రూ.65వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న రిలయన్స్, 2.50 లక్షల మందికి ఉపాధి**

**వెనుకబడిన ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక వెలుగులకు శ్రీకారం**

కనిగిరిః రాష్ట్రంలో వెనుకబడిన ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక వెలుగులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపల్లి గ్రామ సమీపంలో రిలయన్స్ న్యూ ఎనర్జీ సంస్థ ఏర్పాటుచేయనున్న ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్(సీబీజీ) ప్లాంట్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏపీ, టీఎస్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయోఎనర్జీ సీఈవో హరీంద్ర కే.త్రిపాఠితో కలిసి భూమిపూజ చేశారు. దివాకరపల్లి వద్ద 475 ఎకరాల్లో, రూ.139 కోట్ల పెట్టుబడితో, 100 టన్నుల సామర్థ్యంతో రిలయన్స్ సంస్థ సీబీజీ ప్లాంట్ ను ఏర్పాటుచేస్తోంది. రిలయన్స్ రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పనున్న 500 సీబీజీ ప్లాంట్లలో భాగంగా తొలిప్లాంటుకు బుధవారం మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. రిలయన్స్ సంస్థ రాష్ట్రంలో రూ.65వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్లను స్థాపించనుంది. తద్వారా 2.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ దేశంలో 4 సీబీజీ హబ్ లను ఏర్పాటుచేయనుండగా అందులో ఒకటి ప్రకాశం జిల్లాలో ఏర్పాటుచేస్తోంది. ముందుగా ప్లాంట్ ఆవరణలోకి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు కూటమి ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికి అభివాదం చేసుకుంటూ మంత్రి నారా లోకేష్ ముందుకు సాగారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, సీఎస్ కె.విజయానంద్, కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ఎమ్.అశోక్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య యాదవ్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, దర్శి ఇంఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి మాజీ ఎమ్మెల్యే ఎన్. పాపారావు, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజి, స్టేట్ అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి

## హౌసింగ్ ఎండీ గౌతమ్

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై వీసీ ద్వారా సమీక్ష

## హాజరైన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -02(ప్రజాబలం ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన నిర్మించాలని హౌసింగ్ ఎండి గౌతమ్ ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆయా మండలాలు, మున్సిపాలిటీలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో హౌసింగ్ ఎండీ గౌతమ్ బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా సమీకృత కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎండీ గౌతం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసిందని తెలిపారు. అర్హులైన వారందరూ పథకాన్ని నిర్ణీత గడువులోగా సద్వినియోగం చేసుకొని ఇండ్లు నిర్మించుకునేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఇంతవరకు ఎన్ని దరఖాస్తులను అప్రూవ్ చేశారు ? ఎన్ని ఇండ్లు గ్రౌండ్ చేశారు? ఎన్ని ఇండ్లు ఎన్ని నిర్మాణాలు పూర్తయ్యాయి అని ఆరా తీశారు. బేస్ మెంట్ వరకు నిర్మాణంలో ముందంజలో ఉన్న ఖమ్మం, సూర్యాపేట ఇతర జిల్లాల అదనపు కలెక్టర్లు, ఎంపీడీవోలతో సమీక్షించారు. వేగంగా బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణాలు ఎలా పూర్తి చేశారు? దానికి అమలు చేసిన ప్రణాళిక ఏంటో అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ వరకు పూర్తయిన ఇండ్లకు త్వరలోనే మొదటి దశ డబ్బులు చెల్లిస్తామని వెల్లడించారు. పూర్తిగా ఇండ్ల నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల బాధ్యులకు సంబంధిత మహిళా సంఘాల నుంచి రుణాలు ఇప్పించాలని సూచించారు. ఇండ్ల నిర్మాణంలో ఏ ఇబ్బందులు ఎదురవుతున్నాయో ఆరా తీశారు. త్వరలోనే నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణాలను చేపట్టనున్నామని వెల్లడించారు. అర్హులైన వారందరూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ఇండ్లను నిర్మించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ఫోటోలను ఎప్పటికప్పుడు అప్లికేషన్లు అప్డేట్ చేయాలని హౌసింగ్ ఎండీ సూచించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 12 మండలాల్లోని 12 గ్రామాలు, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8 వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లా వ్యాప్తంగా ఒక వెయ్యి 23 ఇండ్లు నిర్మాణానికి ఆమోదించగా, నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని అదనపు కలెక్టర్ వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ శంకర్ డి ఈ ఖాజా ముజఫరుద్దీన్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో వివిధ డిపార్ట్మెంట్ కు భోజనం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 02 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీలో మైనార్టీ సంఘం అధ్యక్షుడు షాహిద్ అలీ,మస్లతుల్లా ఆధ్వర్యంలో భోజనం పెట్టడం జరిగింది.బుధవారం ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ...లక్షెట్టిపేట ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో వివిధ డిపార్ట్మెంట్ కు సంబంధించి ఉన్నతాధికారులకు,మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు మైనార్టీ సంఘం అధ్యక్షులు షాహిద్ అలీ మస్రతుల్లా ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేసి వారిని మైనార్టీ అధ్యక్షులు షాహిద్ అలీ మైనార్టీ జనరల్ సెక్రెటరీ నవాబ్ ఖాన్ మరియు అబ్బు బాయ్ జమీర్ భాయ్ ఇసాక్ ఇలియాస్ అన్వర్ ఖాన్ ఖలీమ్ అన్వర్ షాఖాన్ సజిల్ అంజుం రియాజ్ మున్నా సమీర్ గుత్తికొండ శ్రీధర్ సూరాం చంద్రమౌళి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు మున్సిపాలిటీ తరఫున పారిశుధ్యంలో గాని నీటి సరఫరా లో గాని విద్యుత్ శాఖ నుంచి విద్యుత్ అంతరాయం గాని పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి సహాయ సహకారాలు గాని అందించినందుకు గాను ఎమ్మార్వో దిలీప్ కుమార్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించి వారికి సన్మానం చేసి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఈ సబ్ రిజిస్టర్ మరియు మున్సిపల్ వార్డులకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వాతంత్ర భారత దేశాన్ని కాపాడుకుందాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 02 :** ఏఐసీసీ పిలుపు మేరకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాలా సురేఖ ఆదేశానుసారం బుధవారం నాడు దండేపల్లి మండలం లోని రాజుగూడ వద్ద జై బాపు...జై భీమ్...జై సంవిధాన కార్యక్రమం లో భగంగా,స్థానిక హనుమాన్ మందిర్ లో పూజచేసి పాదయాత్ర ప్రారంభం చేసిన కార్యక్రమం కో ఆర్డినేటర్ రామగిరి బాణేష్,మండల పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు అనంతరం రాజుగూడ నుండి దప్పు చప్పుళ్లతో,భారీగా జనం తో ర్యాలిగా వచ్చి తాళ్లపేట లోని అంబేద్కర్ కొమురం భీమ్ విగ్రహాలకు పూల దండలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి,పాదయాత్ర ను నాగసముద్రం, మాకులపేట మీదుగా కొనసాగించి లింగాపూర్ లో ముగించినారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మండలం లోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచ్ లు,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి..

## లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి.

## ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్ మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

## మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. పరితోష్ పంకజ్ ఐపియస్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా ఈ రోజు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని అన్నారు అత్యాచార, పొక్సో కేసులలో ధర్యాప్తును వేగవంత చేయాలని అన్నారు.ముఖ్యంగా, యన్.బి.డబ్ల్యూ, మిస్సింగ్ కేసులను చేధించడానికి సబ్-డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని డియస్పీ లకు సూచనలు చేశారు. ఆస్తి సంభందిత నేరాలకు సంబంధించి పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. యన్.డి.పి.యస్. కేసులలో నేరస్తులపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలని, వాణిజ్య పరంగా 20 కిలోల బరువు కలిగిన గంజాయిని అక్రమ రవాణా చేసిన గంజాయి స్మగ్లర్ల ఆస్తులను కోర్టుకు అటాచ్ చేయాలని, అలవాటు పడిన నేరస్తులపై పిట్ యన్.డి.పి.యస్ యాక్ట్ కు సిఫార్సు చేయాలన్నారు,ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి 1 గంటలో 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృ ష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్లను కలుపుతూ ఉండే లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం,



రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలిగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లో లోపాలున్నట్లయితే నేషనల్ హైవే అథారిటీకి లేక రాయలని అన్నారు. ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనదారులతో మర్యాదగా మాట్లాడాలన్నారు,అనంతరం పోలీసు వాహనాలను ఇన్స్పెక్షన్ చేస్తూ, యస్.హెచ్.ఓ వెహికిల్ నుండి బ్ల్యూకోర్ట్ బైక్స్ వరకు ప్రతి వెహికిల్ పూర్తి స్థాయిలో కండిషన్ లో ఉండాలని, యస్.హెచ్.ఓ. లకు సూచించారు. వెహికిల్ నియమించబడిన డ్రైవర్స్ వెహికిల్ క్లీన్ గా ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, సైబర్ క్రైమ్ డియస్పి వేణు గోపాల్ రెడ్డి, యస్.బి. ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ కిరణ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ నియమాలు ఉల్లంఘించిన ఆసుపత్రులపై కొరడా

## జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సి ఉమా గౌరీ




**పజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 2:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చెంగిచెర్లలోని భవిష్యా వెల్ విషర్ హాస్పిటల్
అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా సేవలను ప్రకటన చేయడం, అర్హత కలిగిన మెడికల్ డైరెక్టర్ లేకపోవడం,
అర్హత లేని సిబ్బందిని నియమించడం,
అధిక శక్తి కలిగిన వైద్య మాత్రలు తప్పుడు వినియోగం,
అనధికార వైద్య చికిత్సలు, మరియు లైసెన్స్ పొందిన పారా మెడికల్ సిబ్బందిని నియమించకపోవడం నందున
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చెంగిచెర్లలోని భవిష్యా వెల్ విషర్ హాస్పిటల్ పై తీవ్రమైన చర్యలు తీసుకోబడ్డాయి.
జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సి ఉమా గౌరీ ,
క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. గీతా, మరియు అసిస్టెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. వినోద్ గారితో పాటు రెవిన్యూశాఖ , పోలీసు అధికారుల సమక్షంలో
యి రోజు హాస్పిటల్ లోని అనేక నియమ ఉల్లంఘనలు గుర్తించబడ్డాయి,
ఈ ఉల్లంఘనల ఆధారంగా, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు తక్షణ చర్యలు తీసుకోబడ్డాయి.

ఆసుపత్రి యాజమాన్యానికి రూ. 5,00,000 జరిమానా విధించబడింది,
అదనంగా, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ 60 రోజులపాటు తాత్కాలికంగా సస్పెండ్ చేయబడింది.
అలాగే, హాస్పిటల్ మేనేజ్మెంట్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసందుకు ఆదేశాలు.
హాస్పిటల్ ప్రాంగణాన్ని తక్షణమే స్వాధీనం చేసుకుని,
అనధికార వైద్య పద్ధతులు కొనసాగించకుండా అన్ని వైద్య పరికరాలు మరియు డయగ్నోస్టిక్ ఉపకరణాలు జప్తు చేయబడ్డాయి.
ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని ఇట్టి చర్యలు తీసుకోవద్దని అని తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 315 వ వర్ధంతిని పురస్కరించుకొని వారికి పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజేశ్వరరావు దేశ్పాండే గారు మాట్లాడుతూ బహుజన ముద్దుబిడ్డ వీరుడు సర్దార్ పాపన్న గారి విధంగా బహుజనులందరూ రాజ్యాధికారం చేపట్టాలని. యువత ముఖ్యంగా వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి మొఘల్ సామ్రాజ్యం పైన దండయాత్ర చేసి మొట్టమొదటిగా బహుజన సామ్రాజ్యాన్ని స్థాపించి తన పరిపాలన దక్షిణ చూపినటువంటి గొప్ప మహనీయుడు సర్దార్ పాపన్న దొరగాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు విట్టల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మందుల నాగరాజు,శ్రీనివాస్ రెడ్డి, మీనా గౌడ్ ,ద్వారకా శివ ,రాము, తేజశ్రీ, మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఉచితంగా సన్న బియ్యం పంపిణీ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 2( ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా,అందోల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆదేశాల మేరకు రేషన్ షాపులో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామ అధ్యక్షుడు భూమయ్య,, సీనియర్ నాయకుడు అంజయ్య, గ్రామ కార్యదర్శి విట్టల్, అందోల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు విద్యాసాగర్( నాని) గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఈద్ మీలాప్ కార్యక్రమంలో మంత్రి దామోదర



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 2, (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలోని అభిషేక్ గార్డెన్లో ఏర్పాటుచేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ, ముస్లిం సోదరులకు, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల, నాయకులు పాల్గొన్నారు...

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్నగర్లో గల పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు,ల్యాబ్,మందుల నిల్వలు,రిజిస్టర్లు,పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వివిధ అనారోగ్య సమస్యలపై ఆసుపత్రులకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని,వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని,ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు.ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, వేసవికాలం అయినందున వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలు చేయకుండా సిజేరియన్ లు చేస్తున్నారు:
## మంత్రి సత్యకుమార్..!!

విజయవాడ చిన్న జబ్బు వచ్చి ఆసుపత్రికి వెళ్లినా డాక్టర్లు రకరకాల టెస్టులు రాస్తూ టెన్షన్ పెట్టేస్తుంటారు. ఇదే అంశంపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోగులను వైద్యులు మానవతా దృష్టితో చూడాలని అన్నారు. అవసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు రాస్తున్నారని విమర్శించారు. సాధారణ ప్రసవాలు చేయకుండా సిజేరియన్ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా అలాగే ఉన్నారని ఎక్కువ టెస్టులు రాస్తేనే వైద్యులు బాగా చేశారనే అపోహలో ఉంటున్నారని చెప్పారు.ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య మంత్రి చెప్పారు. రోగులను వైద్యులు చిరునవ్వుతో పలకరించాలని అన్నారు. ఎన్టీఆర్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణస్వీకారం ఈరోజు జరిగింది. ఈ కార్యక్రమానికి సత్యకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలను సాధించాలి
## -మహిళా సాధికారతకు తోడ్పాటు అవసరం
## -డి ఆర్ డి ఓ కిషన్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 2** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలను సాధించాలని టి ఆర్ డి ఓ కిషన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఆర్థిక సంవత్సరం 2024 - 25 వ ఆర్థిక సంవత్సరంకు గాను స్త్రీనిధి రుణాల లక్ష్యాలను సాధించినందుకు అలాగే తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించినందుకు గాను జిల్లాలో గల ఏడు మున్సిపాలిటీలలో మందమర్రి మున్సిపాలిటీకి స్త్రీనిధి ఉత్తమ అవార్డుకు ఎంపికవడం సంతోసమన్నారు. ఈ అవార్డును మందమర్రి పట్టణ సమాఖ్య పదాధికారులైన సంధ్య, రాధ, మెప్మా టిఎంసి రఘురాం లకు ఆయన ఘనంగా సత్కరించి మెమోంటో అందించారు. మెప్మా లో ఆర్ పి ల పని తీరు వల్లనే ఇది సాధ్యమైందన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఈ అవార్డ్ వచ్చేందుకు కృషి చేసిన పడదికారులను మెప్మా టీ. ఏం.సీ రఘు రాం ను ఆయన అభినందించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా మహిళలను అన్ని రంగాల్లో ముందుకు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ వెంకటరమణ, సంస్థాగత నిపుణురాలు స్వర్ణలత, ఏపిఎం లు జిల్లా సమాఖ్య పదాధికారులు పాల్గొన్నారు.



# ఏకకాలంలో పన్ను చెల్లించి రాయితీ పొందండి
## -మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 2:**మందమర్రి పట్టణ ప్రజలు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఆస్తి పన్నులు ముందస్తుగా ఏక మొత్తములో చెల్లింపు చేసిన వారికి తెలంగాణ పురపాలక చట్టం 2019 సెక్షన్ 100(1) ప్రకారం ఆస్తి పన్నులో 5% రాయితీని కల్పించటం జరిగిందని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సదవకాశము కేవలము 30.04.2025 వరకు మాత్రమే కలదని పట్టణ ప్రజలు ఈ అవకాశమును వినియోగించుకొని మీ వద్దకు వస్తున్నటువంటి వార్డు అధికారి లేదా బిల్ కలెక్టర్ వద్ద చెల్లింపు చేయాలని ఆయన తెలిపారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని

### ముగ్గురు పిల్లల్ని ఊపిరాడకుండా చేసి చంపిన కన్నా తల్లి
### పోలీసుల అదుపులో హంతకురాలు రజిత(లావణ్య,)ప్రియుడు సూరు శివ కుమార్.
### వివరాలు వెల్లడించిన: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి: జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్.మాట్లాడుతూ.. రజిత (లావణ్య)కు ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం చదువుతున్న సమయం (2013)లో తనకన్నా వయస్సులో 20 సంవత్సరాలు పెద్ద వాడైన అవురిచింతల చెన్నయ్య తండ్రి లేట్ రామయ్యతో వివాహ జరిగింది. వీరికి ముగ్గురు (1. ఏ. సాయి కృష్ణ, వయస్సు: 12 సం,లు, 2. ఏ. మధుప్రియ, వయస్సు: 10 సం,లు, 3. ఏ. గౌతమ్, వయస్సు: 8 సం,లు) పిల్లల సంతానం కలదు. వీరి స్వస్థలం మెథక్ పల్లి గ్రామం, తలకొండపల్లి మండల్, రంగారెడ్డి జిల్లా. గత 3-సంవత్సరాల క్రితం అమీన్పూర్ గ్రామం, బీరంగూఢ, రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటూ చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా, రజిత (లావణ్య) ప్రైవేట్ స్కూల్ టీచర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు,సుమారు 6 నెలల క్రితం రజిత ( లావణ్య ) 10వ తరగతి క్లాస్మేట్స్ అందరూ కలిసి పార్టీ జరుపుకుందామని ప్లాన్ చేసుకుంటున్న సమయంలో తన 10వ తరగతి క్లాస్ మేట్ అయిన శివతో స్నేహం మరితగా ఏర్పడి రోజు చాటింగ్, కాల్స్, వీడియో కాల్స్ మాట్లాడేవారు. చాలా సార్లు శారీరకంగా కూడా కలవడం జరిగింది.రజిత(లావణ్య)కు, చెన్నయ్యకు ఎక్కువ ఏజ్ గ్యాప్ ఉండడం వల్ల మొదటి నుండే రజితకు చెన్నయ్య అంటే ఇష్టం ఉండేధి కాదు. తరచూ గొడవలు పడేవారు. శివ కలిసినప్పటి నుండి రజిత జీవితం ఆనందంగా ఉందని, శివకు పెళ్లి కాకపోవడంతో ఎలాగైనా అతన్ని పెళ్లి చేసుకుని జీవితాంతం సుఖంగా ఉండాలని అనుకొని, పెళ్లి చేసుకోమని శివను ఆడగగా ఒకవేళ రజితకు పెళ్లి కాకపోయి ఉంటే, పిల్లలు లేకుంటే ఉంటే ఒంటరీగా తనతో వస్తా అంటే ఖచ్చితంతా పెళ్లి చేసుకుంటా అని చెప్పడంతో, శివ ను పెళ్లి చేసుకోవాలంటే పిల్లల అడ్డు తొలగించుకోవాల్సిందే అని నిర్ణయించుకొని, తేదీ: 27.03.2025 సాయంత్రం 6:గంటలకు పిల్లలను చంపేస్తాను అని శివకు చెప్పగా ఆ పనిని త్వరగా పూర్తి చేయమని అనడంతో అదే రోజు రాత్రి తన భర్త భోజనం చేసి రాత్రి 10.00 గంటలకి ట్యాంకర్ తీసుకొని చందానగర్ వెళ్ళగా అదే మంచి సమయం అని భావించి, మొదటగా పెద్ద కొడుకు సాయికృష్ణ ను, కూతురు మధుప్రియ ఆతర్వాత చిన్న కొడుకుని గౌతమ్ ను ఇలా ముగ్గురిని ఒకరి తరువాత ఒకరిని ముక్కు, మూతిపై టవల్ వేసి, చేతితో గట్టిగా అధిమి పట్టుకొని, ఊపిరాడకుండా చేసి, చంపివేసినట్లు విచారణలో తేలింది.ఏ-1, ఏ-2 లు కుట్ర పన్ని పిల్లల్ని అడ్డు తొలగించుకోవాలని ఏ-2 ప్రొత్సహించగా ఏ-1 అత్యంత కిరాతకంగా ముగ్గురు పిల్లలను ఊపిరాడకుండా చేసి చంపివేసిందని, నిందితులిద్దరిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, రిమాండుకు తరలించడం జరుగుతుంది అన్నారు.నిందితుల వివరాలు: ఏ1: రజిత(లావణ్య)కు భర్త చెన్నయ్య, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్త: ప్రైవేట్ స్కూల్ టీచర్, నివాసం రాఘవేంద్ర కాలనీ, బీరంగూడ గ్రామం, అమీన్పూర్ మండలం, స్వస్థలం మెధక్ పల్లి గ్రామం, తలకొండపల్లి మండల్, రంగారెడ్డి జిల్లా.ఏ1: సూరు శివ కుమార్ తండ్రి రాములు, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: గోడుకొండ్ల గ్రామం, చింతపలి మండలం, నల్గొండ జిల్లా,ఈ ప్రెస్ మీట్ నందు పటాన్ చెర్వు డియస్పీ రవీందర్ రెడ్డి, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్, పటాన్చెర్వు డిఐ రాజు ఇన్స్పెక్టర్, అమీన్పూర్ ఎస్ఐలు సోమేశ్వరి తదితరులు ఉన్నారు.

# మణికొండలో యదేచ్ఛగా కట్టడాలు.




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 2 ఏప్రిల్ 2025.** గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ రాజకీయ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు మణికొండ పురపాలక సంఘ పరిధిలోని తులిప్ గార్డెన్స్, ఫ్రెండ్స్ కాలనీలోని ఫస్ట్ లైన్ మరియు జైహింద్ నగర్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు వెలుగు పరచిన ప్రధాన సమస్యలు, స్థానికంగా ఉన్న ఫ్రెండ్స్ కాలనీ పార్క్ లో పిల్లలు ఆడుకొనే మరియు పెద్దలు జిమ్ చేసే పరికరాలు దెబ్బతిన్నవని వాటి సంరక్షణ బాధ్యత ఉన్న మున్సిపల్ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని వాపోయారు. ప్రజా నాయకులు వారి సంబంధితుల అండదండలతో మునిసిపల్ చట్టాన్ని తుంగలో తొక్కి యదేచ్ఛగా ఇష్టం ఉన్నన్ని అంతస్తులు కడుతున్నను అడిగే నాధుడు కరువైనాడని స్తానికులు ఆరోపిస్తున్నారు. లాలమ్మ గార్డెన్స్ నుండి, ఫ్రెండ్స్ కాలనీ వైపు నుండి తులిప్ గార్డెన్ గుండా వెళ్లే రోడ్డు మార్గంలో ద్విచక్ర వాహన దారులు అతివేగముగా వెళుతున్న కారణంగా యాక్సిడెంట్స్ లు జరుగు తున్నాయని తెలియజేస్తూ పరిష్కారంగా మున్సిపాలిటీ వారు స్పీడ్ బ్రేకర్లు వేయించాలని కోరారు. కొన్నిచోట బోర్లు ఎండిపోయిన కారణంగా కేవలం హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారి నీటిపై ఆధార పడిన కారణంగా వారు సరిపడ నీళ్లు వదలక పోవడం వలన ఎక్కువగా ట్యాంకర్ల మీద ఆధార పడడంతో స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ మధ్యకాలంలోనే కొత్త డ్రైనేజీ లైన్ వేసినప్పటికీ తరచు డ్రైనేజీ సమస్య వస్తున్నదనీ వాపోయారు. ఫ్రెండ్స్ కాలనీ రోడ్డు నుంచి తులిప్ గార్డెన్ రోడ్డు ప్రవేశం ప్రాంతంలో గుంతల మయం కారణంగా వాహన దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అట్లాగే ఫ్రెండ్స్ కాలనీ ఫస్ట్ రోడ్డు డ్రైనేజీ పైప్లైన్ కారణంగా రోడ్డు పునర్నిర్మాణం జరగలేదు. పై పెచ్చు తరచూ ఈ రోడ్ లో షేక్పేట్ నుండి డ్రైనేజీ సమస్య తలెత్తుతున్నది. ఈ రోడ్ లో స్థానికులకు మంచినీటి ట్యాంకర్ బుక్ చేసిన తర్వాత సమయానికి రానందువలన దీంతో ఇక్కడ స్థానికులు ప్రైవేట్ ట్యాంకర్ పై ఆధార పడుతున్నారు. పైప్లైన్ రోడ్డు నుంచి జైహింద్ నగర్ వెళ్లే ప్రవేశం వద్ద రోడ్డు గుంతల మయంగా ఉందని తెలిపినారు. కావున పైన తెలిపిన అన్ని సమస్యలను మణికొండ మున్సిపాలిటీ వారు మరియు హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారు పరిగణలోకి తీసుకొని స్పందించి స్థానికుల సమస్యలను పరిష్కరించాలని చెప్పి మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నదనీ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, బుద్ధోలు బాబు, మాల్యాద్రి నాయుడు, శ్రీనివాస్ చారి, సంఘం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, కిరణ్ యాలాల, భాను చందర్, సుమనలిని, బొడ్డు శ్రీధర్ తదితరులు తెలియ పరచడం జరిగినది.




# అక్రమ అరెస్టులతో భయపడేది లేదు...



**రాజన్న సిరిసిల్ల జిల్లా,ఏప్రిల్ -2 (ప్రజా బలం ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మహిళ జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ అరెస్ట్ . తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములను కాపాడేందుకే అక్రమ అరెస్టులకు నిర్బంధాలకు ప్రభుత్వం పాల్పడుతుందని బిజెపి జిల్లా మహిళ అధ్యక్షురాలు ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షురాలు బుధవారం రోజున అసెంబ్లీ ముట్టడిని చేయడానికి వెళుతుండగా అసెంబ్లీ మార్గమధ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా అధ్యక్షురాలుతో పాటుగా మండల అధ్యక్షురాలను హైదరాబాదులోని రామ్ గోపాల్ పేట పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో వారిని నిర్బంధించారు. ఈ అరెస్టులు కాంగ్రెస్ నియంతృత్వపాలనకు పరాకాష్టగా ఉంటుందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో వందలాది చెట్లు నరికివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయాన్ని ప్రశ్నించేందుకు పూనుకున్న బీజేపీ మహిళా నాయకురాలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనంగా ఉంటుందన్నారు. చెట్ల నరికివేత, పర్యావరణాన్ని నాశనం చేస్తూ, ప్రశ్నించేవారిని అక్రమంగా అరెస్టు చేస్తున్న కాంగ్రెస్ వైఖరి కి, ఇది నిదర్శనమని చెబుతున్నారు. ఎమర్జెన్సీని తలపించే విధంగా చేస్తున్నారని మీడియాతో తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ,కార్యదర్శి కర్నే హరీష, పట్టణ అధ్యక్షురాలు వైశాలి, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షురాలు దాసరిపూర్ణిమ ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు జిల్లా కలెక్టర్ ఘన నివాళి
## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాపన్న వర్ధంతి



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -2 (ప్రజాబలం ప్రతినిధి)** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఘనంగా నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ హాజరై పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఎల్ డీ ఎం మల్లికార్జున్ రావు బీసీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న గోశాలకు ఐదు ట్రాక్టర్ల పశుగ్రాసం వితరణ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సుప్రసిద్ధ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని గోశాలకు బుధవారం రోజున నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం మైలారం వాస్తవ్యులు వంచ రవీందర్ రెడ్డి ఐదు ట్రాక్టర్ల పశు గ్రాసాన్ని రాజన్న ఆలయ అధికారులకు అందజేసి రసీదులు పొందినారు. వీరికి రాజన్న ఆలయ అధికారులు ప్రత్యేక దైవ దర్శనం కల్పించారు.

## ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి-2 (ప్రజాబలం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆర్థిక సహాయముతో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధ్వర్యంలో, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గ్రామీణ ప్రాంతములలో(10) పది శిక్షణ శిబిరములు నిర్వహించుటకుగాను మే 01 నుండి 31 మే 2025 వరకు , 14 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాల బాలికలకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు (నాన్ రెసిడెన్సియల్) నిర్వహించుటకు గాను ఉత్సాహవంతులైన సీనియర్ క్రీడాకారులు/ జాతీయ క్రీడాకారులు/ వ్యాయామ ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు కోరడమైనది. సీనియర్ క్రీడాకారులు/ జాతీయ క్రీడాకారులు అయితే వారు సాదించిన ప్రగతికి సంభందించిన ధ్రువ పత్రముల కాపీలను ఇందువెంట జతచేయగలరు. ఒక్కక్కరు ఏదేని ఒక్క క్రీడాంశమునకు మాత్రమే ధరఖాస్తు చేసుకోవలెను, మరియు ముఖ్యముగా గ్రామీణ ప్రాంతములో స్థానికముగా ఉండి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించ గలిగేవారు మాత్రమే ధరఖాస్తు చేసుకోగలరు.


1. శిక్షణ శిబిరమును నిర్వహించిన కోచ్ లకు గౌరవ వేతనము ఇవ్వబడును. 2. శిక్షణ ఇచ్చుటకు క్రీడా సామాగ్రిని సమకూర్చబడును. కావున,ఆసక్తి కలిగిన సీనియర్ క్రీడాకారులు/ జాతీయ క్రీడాకారులు/ వ్యాయామ ఉపాధ్యాయుల నుండి ఈ నెల 11-04-2025 సాయంత్రం 5.00 గంటలలోగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కలెక్టర్ కార్యాలయము రెండవ అంతస్తు రూమ్ నెం. 19 లోగల జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కార్యాలయము నందు తమ యొక్క ధరఖాస్తులు సమర్పించగలరు.( తేది: 11-04-2025 తరువాత వచ్చిన ధరఖాస్తులకు ప్రాముఖ్యత ఇవ్వబడదు).

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9440239783,7569207411.

# బుల్కాపూర్ నాల, పందెంవాగు స్థలాలను పరిరక్షించే నాధుడే కరువాయే !




**ప్రజాబలం స్పెషల్ బ్యూరో ప్రతినిధి 2 ఏప్రిల్ 2025** ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన ఇంజనీర్ హుస్సేన్ షా వలి ద్వారా రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోనే ప్రఖ్యాతి గాంచిన బుల్కాపూర్ గ్రామం నుండి గురుత్వాకర్షణ శక్తి మేర రూపొందించిన బుల్కాపూర్ నాల ఖాజాగూడ దాటిన తరువాత మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ల్యాంకో హిల్స్ గుండా మఱ్ఱిచెట్టు మీదుగా, మార్గ మధ్యంలో ఎల్లమ్మ చెరువు మత్తడి నీటిని, ముష్కిం చెరువు మత్తడి నీటిని కూడ ఇందులో కలుపుకొని పంచవటి కాలనీ దాటుకొని శైక్పెట్ నాల ద్వారా గతంలో హుస్సేన్ సాగర్ లో కలసేది, అప్పటి అధికారుల మద్దతుతో కొద్ది కాలం క్రితం అట్టి మంచి నీటి నాలా ఒక వైపు బఫర్ జోన్ కొంత మేర స్థలాన్ని రహదారిగా మార్చినను అట్టి రోడ్డు కూడా సగం వరకు అక్రమ వాహనాల పార్కింగ్ లకు వాడు కుంటున్నారనీ స్థానికులు వాపోయారు మరియు కాలక్రమేణ మణికొండ పరిధి లోని మఱ్ఱిచెట్టు పరిసర ప్రాంతాల లోనీ మొత్తంగా 100 శాతం బుల్కాపూర్ నాల స్తలం కాస్తా పూర్తిగా ఆక్రమణలకు గురి అయిందని మరియు పంచవటి కాలనీ దాటుకొని శైక్పెట్ నాల వైపు వెళ్లకుండా కట్టడి చేయడం వలన, మిగిలిన కాస్తో కూస్తో మంచి నీటి బుల్కాపూర్ నాల కాస్త డ్రైనేజీ లను అనుసంధానం చేయడం వలన డ్రైనేజీ కాలువగా మారి పంచవటి కాలనీ వద్ద పందెం వాగు వైపుకు మళ్లించడం దరిమిలా మంచి నీరు పారుదలగా ఉన్న పందెం వాగు కాస్త డ్రైనేజీ కాలువగా మారడం జరిగినది. వర్షాకాలంలో అట్టి వాగు మరియు నాల రెండూ కలసి పందెన్వాగుగా కలుషితమై పొంగి పొర్లుతూ దుర్గంధంతొ సహా పంచవటి కాలనీ దాటుకొని సమ సమాజం లోనే పెద్ద మనుషులుగా చలామణి అవుతూ మహా నగరంలోనే భారీ వ్యయంతో కట్టుకున్న ది ట్రయల్స్ డూప్లెక్స్ విల్లాలలో జీవిస్తున్న వారి గ్రౌండ్ ఫ్లోర్ ఇండ్ల లోకి మూడు నాలుగు అడుగుల వరకు దుర్గంధపు నీరు రావడం, విపరీత పరిస్థితిలో అక్కడి లక్ష్మీ పుత్రులు కాస్తా పైన ఫ్లోర్ లలో జీవనం కొనసాగించడం మినహా ఏమి చేయలేని పరిస్థితిలో, సమయం గడపడం జగమెరిగిన సత్యం అని ! ఇందు మూలంగా వర్షాకాలంలో ఈ విల్లాల పరిసర ప్రాంతాలలో నివసించే ప్రజలు మరియు ముంపు ప్రాంతాలలో నివసించే ప్రజలు కూడా అట్టి కంపు వాగునీటి ముంపుకు గురవుతు నానా తిప్పలు పడుతున్నారనీ తమ వ్యధను స్థానికులు ఏకరువు పెట్టారు, అంతే కాకుండా పందెన్వాగు ముందుకు సాగి చిన్న చెరువులో కలసి దుర్గంధపు వాసన వెదజల్లుతూ, గుర్రపు డెక్కకు నిలయమై దోమలకు అనువైన ప్రాంతంగా విరాజిల్లుతూ, వాటి బెడదతో అలకాపూర్ పరిసర ప్రాంత వాసుల పిల్లలు వయోజన వృద్దులు అనారోగ్యం పాలవుతున్నారని తమ వ్యధను వెళ్లబోసుకున్నారు. అట్టి పందేన్వాగు మూసి నదిలో కలిసే ముందు ఇబ్రహీంబాగ్ పెద్దచెరువును కూడా అపరిశుభ్రత పరచడం వలన నెక్నంపూర్ పరిసర ప్రాంతలలో కాలుష్యము లేని స్థలాలుగా ఎంచుకొన్న ఫ్లోటిలా, టేక్వుడ్, స్పెక్ట్రమ్ విల్లాస్ నివాసులు మరియు పయనీర్, ఈ.వీ.వీ, వెంకటేశ్వర, వై.ఎస్.ఆర్ కాలనీల ప్రజలు ప్రతి రోజూ దోమల బెడద తో పాటు వాయు కాలుశ్యంతో కూడిన దుర్గంధ వాసనతో నరక యాతన పడుతుండగా ఉడతా భక్తిగా ది సిటిజన్స్ కౌన్సిల్ కార్యదర్శి బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి వారి శక్తి మేర స్వంత ఖర్చుతో దోమల నివారణకు ఫాగ్గింగ్ చేయిస్తున్నారని, అందుకు కొంత మేర ఉపశమనం కలుగుతుందని స్తానిక ప్రజలు తెలిపినారు. తదుపరీ బుల్కాపూర్ నాల మరియు పందేన్వాగులకు చెందిన బఫర్ జోన్ ఫెన్సింగ్ లను ఇరువైపులా ఎటు వీలైతే అటు సైతం తప్పించి అట్టి స్థలంలను ఆక్రమించుకొని కబ్జా చేసి అంతస్థుల మీద అంతస్తుల ఇండ్లు కట్టుకొని దర్జాగా ఉంటుండగా, ప్రతీ విషయం కూల కశంగా తెలుసుకొని కూడా స్పందించకుండా, పరిగణలోకి తీసుకోకుండా సంబంధిత అధికారులు మాత్రం తమాషా చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం చూసి మర్మ మెరిగిన మణికొండ ప్రజలు విడ్డూర పడుతున్నారు.



## సర్వే నంబర్ 145, 163 లో నిర్మాణ అనుమతులు ఇవ్వండి
## మేడ్చల్ కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి (ప్రజాబలం) ఏప్రిల్ 02:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ డివిజన్ హైదర్ నగర్ గ్రామ సర్వే నంబర్ 145, 163 పార్ట్ లలో ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులు జారీ చేయాలని కోరుతూ ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రును బుధవారం కలిసి కోరారు. గత మార్చి నెల నుంచి ఇక్కడి సర్వే నంబర్ లలోని సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, వసంత నగర్, భగత్ సింగ్ నగర్, సీబీసీఐడీ కాలనీ, ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ, ఎస్.ఎస్.కాలనీ లలో గత నలభై ఏళ్లు కిందటనే లే అవుట్ చేసి ఇళ్ల స్థలాలు గా అభివృద్ధి చేసారని అప్పటి నుంచి గత మార్చి నెల వరకు ఇళ్ల నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ మొదలుకొని మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి వరకు అనుమతులను జారీ చేశారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత నెల నుంచి ఇంతవరకు ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులను మంజూరు చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు కలెక్టర్ వద్దకు ఫైల్ పంపుతున్నారని. అకస్మాత్తుగా అనుమతులను నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనేక సంవత్సరాలుగా లేని సమస్యలు అకస్మాత్తుగా ఎలా వచ్చాయని ప్రశ్నించారు.

## హెచ్.సి.యు విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జి తగదు

## వికారాబాద్ బి.ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 2( ప్రజా బలం )** వికారాబాద్ జిల్లాప్రభుత్వ భూములను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయొద్దని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న హెచ్.సి.యూ విద్యార్థులు మరియు ప్రొఫెసర్లను గవర్నమెంట్ అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు. అదేవిధంగా వారిపై లాటిచార్జి చేయడం అత్యంత హేయమైన చర్య.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములను అమ్మ వద్దని పలికి, ఇప్పుడు 400 ఎకరాల ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పూనుకోవటం దుర్మార్గ%శీ%కెసిఆర్ హయాంలో గ్రీన్ కవరేజ్ పెరిగి, ప్రపంచంలోనే హైదరాబాద్ పట్టణం గ్రీన్ సిటీగా గుర్తింపు పొందింది. కెసిఆర్ గవర్నమెంట్ లో హరితహారం జరిగితే, రేవంత్ రెడ్డి గవర్నమెంట్ లో హరిత సంహారం జరుగుతుంది.

రేవంత్ రెడ్డి గవర్నమెంట్ వచ్చాక, గ్రీన్ కవరేజ్ తగ్గడం,భూగర్భ జలాలు తగ్గడం చూస్తూ ఉంటే, భావితరాలకు సహజ సంపదను దూరం చేయడమే అనిపిస్తుంది.కొన్ని దేశాలలోలి కలుషితమైన వాతావరణంతో ఇప్పటికే ఆక్సిజన్ క్లబ్బులు ఏర్పడటం మనం గుర్తుపెట్టుకోవాలి. అటువంటి పరిస్థితి మన దేశంలో, మరీ ముఖ్యంగా మన రాష్ట్రంలో రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆడ రాక పాత గజ్జలు అన్నట్లు పరిపాలన చేతగాక, చేతులెత్తేసిన కాంగ్రెస్ సర్కారు,ఈ విధమైన చర్యలు చేయడం దారుణం. మన హైదరాబాద్ పట్టణము మోస్ట్ లివబుల్ సిటీగా గుర్తింపు పొందింది. దాన్ని అలాగే కొనసాగించే బాధ్యత మనందరి పైన ఉంది.ఇప్పటికైనా ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడం అనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనిలి బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా తరపున డిమాండ్ చేస్తున్నాము.

## ఢిల్లీలో సత్యా గ్రహ ఆమరణ దీక్ష చేస్తున్న బీసీ నాయకులు




**కూకట్పల్లి (ప్రజబలం) ఏప్రిల్ 02:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్ లో పెట్టాలని, కేంద్ర ప్రభుత్వానికి విన్నవిస్తూ నిన్న జంతర్ మంతర్ వద్ద జరిగిన సత్యా గ్రహ దీక్ష ఆమరణ దీక్ష చేస్తున్న బీసీ నాయకులనిఅరెస్ట్ చేసి రాత్రి 9గంటలకు నారేల్ల పోలీసుస్టేషన్ ముందు వదిలివేయడం జరిగినది దేశ వ్యాప్తంగా జనగణ తో పాటు కులగణ చెపట్టాలని న్యూఢిల్లీ తెలంగాణ భవన్ లో రెండవ రోజు దీక్ష కొనసాగిస్తున్న బీసీ ఆజాది జేఏసీ కన్వీనర్ హిందూ బీసీ మహాసభ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర వీరికి మద్దతుగా బీసీ ఆజాద్ ఫెడరేషన్ జక్కన్ సంజయ్ కుమార్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్ అంబేద్కర్, ఆజాది సంగం రాష్ట్ర అధ్యక్షులు కొంగర నరహరి, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే సామాజిక ఉద్యమ నాయకులు బండారి గంగాధర్,మోహన్ రెడ్డిరాఖేష్ మాకు మద్దతు గా తెలంగాణ పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కొండా సురేఖ బిజెపి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాలు బీసీ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా సన్న బియ్యం పంపిణీ







**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 2( ప్రజాబలం)** అందోల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆదేశాల మేరకు రేషన్ షాపులో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామ అధ్యక్షుడు భూమయ్య,, సీనియర్ నాయకుడు అంజయ్య, గ్రామ కార్యదర్శి విట్టల్, అందోల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు విద్యాసాగర్( నాని) గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలోపాల్గొనని మంత్రి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 2( ప్రజాబలం)** రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో నిరుపేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు, ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉగాది నుంచి ఈ పతాకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు,, అందులో భాగంగానే జిల్లావ్యాప్తంగా, వివిధ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు పాల్గొని ఈ సన్న బియ్యం పతాకాన్ని ప్రారంభించారు, మన ఆందోల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నటువంటి దామోదర్ రాజనర్సింహ మాత్రం ఈ కార్యక్రమంలో జిల్లాలో ఎక్కడ పాల్గొనలేదు, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొంది, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలో ఉన్న మంత్రి మాత్రం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొనకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది, మంత్రి మంగళవారం జిల్లా కేంద్రంలో ఉన్నప్పటికీ, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఎక్కడ పాల్గొనలేకపోయారు...

## సౌకర్యాలు లేని, అనుమతులు లేని ప్రైవేట్ ఆసుపత్రులను మూసేయించండి.

## కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బుర్ర రవితేజ గౌడ్.



**రాజన్న సిరిసిల్ల, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సరియైన అనుమతుల్లేకుండా తగిన అర్హత లేని, అద్దె డాక్టర్లతో ఆసుపత్రులను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు ఆసుపత్రులను మూసి వేయించండి అని కోరుతూ టీపీసీసీ లీగల్ డిపార్ట్మెంట్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, అర్హత లేని అర కొర సిబ్బంది మరియు సదుపాయాలతో, పరిమితికి మించి న పడకలు ఏర్పాటు చేసి, నాసిరకం వైద్యం చేస్తున్న ఆసుపత్రులపై తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇటీవల ఒకరు ఉదయం అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రికి వస్తే చేయాల్సిన ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించకపోవడం వలన సాయంత్రం గుండె జబ్బుతో మరణించారని తెలిపారు. మనిషి జీవించే హక్కు రాజ్యాంగం కల్పిస్తున్నందున, ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రమాణాలు పాటించని అనుమతులు పొందని సంబంధిత ఆసుపత్రులను తక్షణమే నివారించాలని ఆయన కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

## చిన్నారి మృతదేహానికి ఫాజుల్ నగర్ లో పోస్టుమార్టం.

### పది రోజుల క్రితం మగ శిశువు మృతి.
### కరీంనగర్ లోని రెండు ప్రైవేటు ఆసుపత్రులపై తల్లిదండ్రుల ఫిర్యాదు.
### వేములవాడ రూరల్ మండలం మెజిస్ట్రేట్ సమక్షంలో చిన్నారి మృతదేహం వెలికి తీసి, పోస్టుమార్టం.







**వేములవాడ టౌన్, ( ప్రజా బలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామానికి చెందిన గండి గీతాంజలి - రాజశేఖర్ దంపతులకు మార్చి నెల 18వ తేదీన కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మగ బిడ్డకు జన్మనిచ్చారు. అయితే పుట్టిన తర్వాత శిశు ఆరోగ్యం నిలకడగా లేకపోవడంతో వెంటనే మరో ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ కూడా చిన్నారి పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని నీలోఫర్ ఆస్పత్రికి తరలించిన తర్వాత గంటల వ్యవధిలో చిన్నారి మృతి చెందాడని దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమ చిన్నారి మృతికి కరీంనగర్ లోని రెండు ప్రైవేటు ఆసుపత్రులు కారణమంటూ కరీంనగర్ పట్టణంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు బుధవారం రోజున కరీంనగర్ లోని రెండవ పట్టణ ఎస్సైలు చంద్రశేఖర్, దీపక్ కుమార్ చిన్నారిని పూడ్చిపెట్టిన వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామానికి చేరుకొని పంచనామ నిర్వహించారు. చిన్నారిని ఖననం చేసిన మృతదేహాన్ని వేములవాడ రూరల్ మండలం మెజిస్ట్రేట్ అబూబకర్ సమక్షంలో బయటకు తీసి చిన్నారి మృతదేహానికి ఏరియా ఆసుపత్రి వైద్యులు ప్రణతి రెడ్డి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# రెండవ రోజు పవర్లూమ్ కార్మికుల సమ్మె.

### సిరిసిల్ల నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ ధర్నా కార్యక్రమం.
### కలెక్టర్ వెంటనే చర్చలు జరిపి డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలి.
### సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముషం రమేష్ డిమాండ్.







**రాజన్న సిరిసిల్ల, ( ప్రజాబలం ),** ప్రభుత్వ ఆర్డర్ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు వార్పిన్, వై పని కార్మికులకు మెరుగైన వేతనాలు ఇచ్చే విధంగా కూలీ నిర్ణయం తీసుకొని సమస్యలు పరిష్కరించాలని చేనేత కార్మికులు చేపట్టిన సమ్మె రెండవ రోజు సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని బి వై నగర్ లోని సమ్మె శిబిరం నుండి బైక్ ర్యాలీగా కలెక్టరేట్ వరకు చేరుకొని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏవో కి వినతిపత్రం అందించడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులముషం రమేష్, వార్పిన్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల సత్యం, వై పని నాయకులు ఒగ్గు గణేష్ మాట్లాడుతూ మనుషుల మానాన్ని కాపాడే వస్త్రం నేసే నేతన్నల పట్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు.

కార్మికుల ఆత్మహత్యల నేపథ్యంలో కార్మికులకు నిరంతరం ఉపాధితో పాటు మెరుగైన వేతనాలు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం చీరల ఆర్డర్ వస్త్రం ఉత్పత్తి ప్రారంభమైనప్పటికీ పవర్లూమ్, వార్పిన్, వైపని కార్మికులకు కూలి నిర్ణయించకుండా అన్యాయం చేస్తుంది అన్నారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సంబంధిత అధికారులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి సమ్మె విరవింపజేయాలని, లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, కోడం రమణ, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండు రమేష్, వై పని వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కుమ్మరి కుంట కిషన్, నాయకులు ఉడత రవి, సబ్బని చంద్రకాంత్, బాస శ్రీధర్, శ్రీకాంత్, సదానందం, వేణు, తిరుపతి, వెంకటేశ్వర్లు, పోచమల్లు పెద్ద ఎత్తున పవర్లూమ్, వార్పిన్, వై పని కార్మికులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ అధికారుల బృందం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని బుధవారం రోజున కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అధికారుల బృందం తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్ ను పరిశీలించడం కొరకు రాజన్న సిరిసిల్ల జిల్లాకు విచ్చేసి, వేములవాడ పట్టణంలో గల రాజన్న ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్ కుమార్ కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ అధికారుల బృందానికి వేదొక్త ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య, ఇన్స్పెక్టర్ నరేందర్, మరి ఇతర అధికార బృందం పాల్గొన్నారు



# ప్రజా పాలనలో పేదలకు సన్న బియ్యం, కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినాలి అనే ఉద్దేశంతో ఈ పథకాన్ని బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ప్రారంభించడం జరిగిందని, వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వ కులాభరణం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూకలమర్రి గ్రామంలో గత ప్రభుత్వాలు దొడ్డు బియ్యం ఇస్తే వాటిని అమ్ముకొని, రీసైక్లింగ్ చేసి పక్కదారి పట్టించారని, అలా జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి అందుకే పేదలకు సన్న బియ్యం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు, యూత్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాలకుర్తి శంకరయ్య, మొండి మల్లయ్య, సామల్ల రాజు, పొట్ల మధు, గాంధీ, సుమిత్, గణేష్, మేడుదుల పరుశురాం, మేడుదుల శ్రీను, కమలాకర్, ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి

**పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు,ఉత్సాహం**
**పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది**
**పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా**



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమ శిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,ఎఓ శ్రీనివాస్,ఆర్ ఐ శ్రీనివాస్, సూపరిండెంట్ లు సందీప్,మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు**
**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**
**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) %దీచీ% 223,హైదరాబాద్ నగర పోలీసు చట్టం1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. డీజే,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా,శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) %దీచీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి,మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (%ఖ% )నుండి (%ట% ) మరియు 22 (2) (%ఖ) డ ( ఎ), డ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %చీశీ ×శ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-04-2025 ఉదయం 6:00 నుండి 01-05- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు,రాస్తారోకోలు, సభలు,సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు,కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము శాంతి భద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# నేరాల నియంత్రణకు అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించాలి.

**డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ సమస్యలు పరిష్కరించాలి. జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.**



**రాజన్న సిరిసిల్ల, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం రోజున మినీ కాన్ఫరెన్స్ హాల్లో సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ.

మొదటగా పోలీస్ స్టేషన్ల వారీగా నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్స్ కేసులు, మిస్సింగ్ కేసులు, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమాచారంతోపాటు, పెండింగ్ కేసులు వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలు, నేరాల నియంత్రణ కోసం పకడ్బందీగా వ్యవహరించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక రూపొందించుకోవాలని, పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు చేదించాలని సూచించారు. పోక్సో, ఎస్సీ, ఎస్టి కేసుల దర్యాప్తులో మరింత నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పెండింగ్లో ఉన్న కేసులలో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి నిందితులను అరెస్టు చేసి త్వరగా చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ చర్యల్లో అన్ని స్థాయిలకు చెందిన పోలీస్ అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలని, నేరాల చేదనలో సాంకేతిక పరి జ్ఞానం వినియోగించాలని అధికారులను ఆదేశించారు.

పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ త్వరితగతిన సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్లో పరిధిలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, సదన్ కుమార్, మధుకర్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 :** బహుజనుల రాజ్యాధికారం కొరకు పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం,జిల్లా అధికారులతో హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బానిస ప్రజల సంక్షేమం కోసం, రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని,ప్రభుత్వం మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి,జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి,జిల్లా వ్యవసాయ అధికారి కల్పన,సాంఘిక సంక్షేమశాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చింతలఘాట్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



**జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/కోహీర్ మండలంలోని చింతలఘాట్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ ఎంపీటీసీ మల్లన్న పటేల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలఘాట్ సుదీర్ కుమార్,మాజీ వార్డు సభ్యుడు రవీందర్ నాయకులు,ఇక్బాల్ చాద్పాషా, విజయ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులను అందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, బాధ్యుల పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com